ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 4
సంచిక : 91
సోమవారం 13 అక్టోబర్ 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## పోరాడుతున్న వెస్టిండీస్
నిలిచిన క్యాంప్‌బెల్, హోప్



07



## నేటి నుంచే నామినేషన్లు

- ఒకే ఇంటి నంబర్ 43 ఓట్లు
- సామాజిక మాధ్యమాల్లో జూబ్లీహిల్స్ ఓటరు జాబితా ఫొటోలు వైరల్
- విచారణకు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశం
- 21 దాకా నామినేషన్ల దాఖలుకు చాన్స్
- 15న సునీత, 17న నవీన్ నామినేషన్లు

.. వివరాలు 3లో



## వాదనలు వినిపించడంలో.. కాంగ్రెస్ ఫెయిల్

మీడియాతో ఇష్టాగోష్టిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

.. వివరాలు 3లో



# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకు కాంగ్రెస్

- స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలుకు యోచన
- జీవో 9పై హైకోర్టు స్టే విధించడం
- మీద ప్రభుత్వపరంగా నేడు పిటిషన్
- నేడు ఢిల్లీకి టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్
- అభిషేక్ సింఘ్వీతో భేటీ అయ్యే అవకాశం
- ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు పరామర్శ




స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన జీవో 9పై తెలంగాణ హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వంతోపాటు పార్టీ పరంగా కాంగ్రెస్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది.

ఆర్డీఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ
## అన్నివిధాలా ఆదుకుంటుంది
ఎస్సారెస్పీ రెండవదశకు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరు పెడుతున్నాం



- తుంగతుర్తి గోదావరిజలాలు ర ప్పించిన ఘనత ఆర్డీఆర్ దే
- కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అలు పెరుగని పోరాటం చేసిన యోధుడు
- దామోదర్‌రెడ్డి మరణం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు
- తుంగతుర్తిలో దామన్న వల్లనే సామెల్‌కు 50 వేల మెజార్టీ
- దామోదర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**రోమింగ్ న్యూస్, తుంగతుర్తి:** రాజకీ యాలలోకి వచ్చి ప్రజాసేవ కోసం సొంత ఆస్తులను సైతం ప్రజాసేవ కో సం ధారబోసిన గొప్ప నాయకుడు దివంగత నేత మాజీ మంత్రి, సీని యర్ కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యాని ంచారు. ఆదివారం తుంగతుర్తి ని యోజకవర్గ కేంద్రంలో జరిగిన దా మోదర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై సంతాప సభలో ప్రసంగిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మా ట్లాడుతూ ఉమ్మడి నల్గొండ

మిగతా 2 లో

# వివేక్ x అడ్లూరి
## ముగిసిన వివాదం మళ్లీ తెరపైకి!



2

- నాపై కావాలనే మంత్రి అడ్లూరి విమర్శలు
- ఆయన్ను రాజకీయాల్లో ప్రోత్సహించింది కాకానే
- అడ్లూరితో నాకు విభేదాల్లేవు: మంత్రి వివేక్
- వివేక్ పార్టీ నేతల సమక్షంలో మాట్లాడాల్సింది
- ఆయన కుమారుడిని గెలిపించింది మేం కాదా?
- ఇక అధిష్ఠానమే చూసుకుంటుంది: అడ్లూరి

## అది మా కుటుంబ సమస్య



- చిన్న చిన్న పంచాయితీలుంటాయి
- సీతక్క, సురేఖ నాతో మాట్లాడారు
- సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా
- పొంగులేటి వివాదంపై టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ వ్యాఖ్యలు
- బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంది
- అందుకే సుప్రీం తలుపు తడుతున్నాం

2


## రిజర్వేషన్ల సాధనకు బీసీ జేఏసీ
రాష్ట్రంలో ఏకమైన బీసీ సంఘాలు
జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్‌గా జాజుల



2

## ఎన్డీయే సీట్ల పంపకం ఖరారు

- బీహార్‌లో బీజేపీ, జేడీయూలు చెరి 101 స్థానాల్లో పోటీ
- ఎల్‌జేపీ (ఆర్)కు 29 స్థానాలు



4

బీహార్ శాసన సభ ఎన్నికల కోసం ఎన్డీయే పక్షాల మధ్య సీట్ల పంపకం ఖరారైంది. మొత్తం నియోజకవర్గాలు 243 కాగా, బీజేపీ, జేడీయూ చెరి 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జేపీ (ఆర్) 29 స్థానాల్లో, ఆర్ఎల్ఎం, హెచ్ఏఎం (ఎస్) చెరి ఆరు స్థానాల్లో పోటీ చేయబోతున్నాయి. బీహార్ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ వివరాలను ఆదివారం ప్రకటించారు.



4

## అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు
పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

- అమ్మాయిలు రాత్రి వేళల్లో బయట తిరగవద్దని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్య
- ఇలాంటి నేరాలపై తమది జీరో టాలరెన్స్ విధానమని స్పష్టీకరణ
- ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- విషయంపై స్పందించిన జాతీయ మహిళా కమిషన్, నివేదికకు ఆదేశం

# కారు కావాలా.. బుల్డోజరా?
## ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ దక్కకుండా ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

- లేదంటే రేవంత్ సర్కారు మరింత రెచ్చిపోతది
- తగిన బుద్ధి చెప్పేనే కాంగ్రెస్ పార్టీకి సోయి వస్తది
- ఈసారి మోకా మిస్ అయితే మళ్లీ దొరకదు
- కమలం పార్టీ పూజకు పనికి రాని పువ్వు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- తెలంగాణభవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేత చెర మహేశ్



03


కారు కావాలో, బుల్డోజర్ కావాలో జూబ్లీహిల్స్ ప్రజలు నిర్ణయించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విజ్ఞప్తిచేశారు. ప్రజావికాసానికి, అభివృద్ధికి కారు సంకేతమైతే, విధ్వంసానికి, వినాశనానికి బుల్డోజర్ ఉదాహరణ అని చెప్పారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఒక్క ఇటుక పేర్చలేదు కానీ, పేదల ఇండ్లను మాత్రం ఈ కాంగ్రెస్ సర్కారు కూల్చివేస్తున్నదని విమర్శించారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ రాకుండా సురుకు పెడితేనే సోయి వస్తదని చెప్పారు.

## ఆపరేషన్ బ్లూ స్టార్ తప్పే..
కాంగ్రెస్ నేత చిదంబరం ఒప్పుకోలు



4

## ట్రంప్‌కు చైనా స్ట్రాంగ్ వార్నింగ్
వెనక్కి తగ్గం.. పోరాటానికి సిద్ధం



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
13 అక్టోబర్
2025







# రిజర్వేషన్ల సాధనకు బీసీ జేఏసీ

**రాష్ట్రంలో ఏకమైన బీసీ సంఘాలు**

**జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్‌గా జాజుల**

**18న రాష్ట్ర బంద్‌కు పిలుపు**

**హైదరాబాద్ :** రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు ఏకమయ్యాయి. బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు 'బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (బీసీ జేఏసీ) ఆవిర్భవించింది. ఆదివారమిక్కడి ఓ హోటల్‌లో జరిగిన సమావేశంలో బీసీ-జేఏసీని ఏర్పాటు చేశారు. జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్‌గా వీజీఆర్ నారగోని, కో చైర్మన్లుగా రాజారాంయాదవ్, దాసు సురేష్, సమన్వయకర్తగా గుజ్జ కృష్ణను ఎన్నుకున్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఈ నెల 13న జాతీయ రహదారుల దిగ్బంధానికి పిలుపునివ్వగా.. ఆర్.కృష్ణయ్య ఈ నెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ రెండు కార్యక్రమాలను వాయిదా వేసి, 18న రాష్ట్ర బంద్‌ను చేపట్టాలని నిర్ణయించారు. కృష్ణయ్య మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లపై స్టే విధించడం ద్వారా రాష్ట్రంలోని బీసీలకు హైకోర్టు అన్యాయం చేసిందన్నారు. ఈ అన్యాయాన్ని నిరసిస్తూ బీసీలంతా రాజకీయ పార్టీలకతీతంగా ఏకమై పోరాడితేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివస్తాయని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని భవిష్యత్తులో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు సాధించేదాకా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 18న జరిగే బంద్‌లో బీసీలు పార్టీలకతీతంగా పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. జాజుల శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీల నోటికాడ ముద్దను పిడికెడు మంది కూడా లేని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ వ్యతిరేకులకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సెగ పెట్టడానికి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. అందుకే రాష్ట్రంలోని ప్రధాన బీసీ సంఘాలు, వ్యక్తులు, శక్తులను సమన్వయం చేసుకుని బీసీ జేఏసీగా ఏర్పడినట్లు తెలిపారు. రెడ్లను రాజకీయ శత్రువులుగా ప్రకటిస్తున్నట్లు చెప్పారు. బంద్ ఫర్ జస్టిస్ పేరిట ఈ నెల 18న జరిగే రాష్ట్ర బంద్‌తో బీసీల బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చూపుతామన్నారు.

# అది మా కుటుంబ సమస్య

**చిన్న చిన్న పంచాయితీలుంటాయి**

**సీతక్క, సురేఖ నాతో మాట్లాడారు**

**సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా**

**పొంగులేటి వివాదంపై టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్**

**బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంది**

**అందుకే సుప్రీం తలుపు తడుతున్నాం**

**ఆర్టీఐ చట్టానికి తూట్లు పొడిచిన బీజేపీ: మహేశ్‌గౌడ్**

**నేనెవరిపైనా ఫిర్యాదు చేయలే: సీతక్క**

**అధిష్ఠానం మందలించలేదు: కొండా**



హైదరాబాద్ : మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క మధ్య వివాదం తమ కుటుంబ సమస్య అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కుటుంబం అన్నప్పుడు అన్నాచెల్లెళ్ల మధ్య చిన్న చిన్న పంచాయితీలు ఉంటాయని, ఈ విషయంపై మంత్రులు కొండా సురేఖ, సీతక్క తనతో మాట్లాడారని చెప్పారు. అయితే వారు ఫిర్యాదు చేసినట్లుగా కాకుండా.. అక్కడున్న సమాచారాన్ని మాత్రమే ఇచ్చారని తెలిపారు. దీనిపై తాను, సీఎం రేవంత్‌రెడ్డి కూర్చుని మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో మహేశ్‌కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఉంటుందని, అధిష్ఠానానికి ఎవరైనా లేఖలు రాసే స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. సామాన్యుడి దగ్గర్నుంచి మంత్రుల వరకు ఎవరైనా వెళ్లి అర్జీలు పెట్టుకోవచ్చన్నారు. ఇక స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని పీసీసీ చీఫ్ అన్నారు. అందుకే జీవో 9పై హైకోర్టు ఇచ్చిన స్టే మీద సుప్రీంకోర్టు తలుపు తడుతున్నామని చెప్పారు. ప్రతిపక్షాల కుట్రలు, కుతంత్రాలకు భయపడేది లేదని, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేశారు. పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నా.. నిర్వహించడం లేదని, బీసీలకు 42 శాతం రిజర్వేషనే తమకు ప్రాధాన్య అంశమని వెల్లడించారు. ఏడాది కిందట జరగాల్సిన ఎన్నికలను.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకే ఆపామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్.. బీసీ వ్యతిరేక పార్టీలు అని, బీసీల నోటికాడికి వచ్చిన కూడును కాలదన్నుతున్నాయని ఆరోపించారు.

**అడుగడుగునా అడ్డుకుంటున్న బీజేపీ..**

బీసీ బిల్లులను బీజేపీ అడుగడుగునా అడ్డుకుంటోందని మహేశ్‌గౌడ్ అన్నారు. ఆ బిల్లులు రాష్ట్రపతి, గవర్నర్ వద్ద ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో బీజేపీకి చెందిన బీసీ ఎంపీలు ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ ఏనాడైనా అడిగారా? అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బీసీ సంఘాల జేఏసీ నిర్వహించనున్న బంద్‌లో తాము కూడా పాల్గొంటామన్నారు. హరియాణాలో సీనియర్ ఐపీఎస్ అధికారి కులవివక్ష కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డారంటే.. సమాజం ఎటుపోతుందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ఐపీఎస్ కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని చెప్పారు. ఇక సమాచార హక్కు(ఆర్టీఐ) సహా.. యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక చారిత్రక చట్టాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని పీసీసీ చీఫ్ ఆరోపించారు. ఆర్టీఐ చట్టానికి 2019లో సవరణలు చేసిన బీజేపీ.. కమిషనర్ల స్వతంత్రతను బలహీనపరిచిందన్నారు. బీజేపీ ప్రభుత్వ అవినీతిని బహిర్గతం చ్టేస వ్యక్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్

**స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలుకు యోచన**

**జీవో 9పై హైకోర్టు స్టే విధించడం మీద**

**ప్రభుత్వపరంగా నేడు పిటిషన్**

**నేడు ఢిల్లీకి టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్**

**అభిషేక్ సింఘ్వీతో భేటీ అయ్యే అవకాశం**

**ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు పరామర్శ**



**హైదరాబాద్/న్యూఢిల్లీ :** స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన జీవో 9పై తెలంగాణ హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వంతోపాటు పార్టీ పరంగా కాంగ్రెస్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టులో టీపీసీసీ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం. ఇటీవల అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సోమవారం ఢిల్లీ వెళుతున్నారు. ఖర్గేను పరామర్శించిన అనంతరం.. పార్టీ పరంగా పిటిషన్ దాఖలు చేసే అంశంపై చర్చించేందుకు ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మనుసింఘ్వీని మహేశ్‌కుమార్‌గౌడ్ కలవనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇక ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సోమవారం పిటిషన్ దాఖలు చేయనుంది. ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే సింఘ్వీ సహా ఇతర న్యాయవాదులతో చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని యోచిస్తున్నామని, దీనికి సంబంధించి అన్ని మార్గాలనూ అన్వేషించాలని కోరారు. రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహించిన తర్వాతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేశామని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కమిషన్ ఏర్పాటు చేయడం, ఆ కమిషన్ అధ్యయనం, సూచనలు, సలహాలతోనే రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించిన విషయాన్ని సుప్రీంకోర్టుకు విన్నవించాలని కోరినట్లు సమాచారం. ఈ మేరకు అన్ని అంశాలనూ పొందు పరుస్తూ సోమవారం పిటిషన్ దాఖలు చేయనున్నట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది.

# ఆర్డీఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా ఆదుకుంటుంది

మొదటి పేజీ తరువాయి

జిల్లా లోని కాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సైతం దామోదర్ రెడ్డి పేరు తెలవని వారు లేరన్నారు. తుంగతుర్తి ని యోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా నా లుగుసార్లు సూర్యాపేట నుండి ఒక సారి గెలుపొంది కాంగ్రెస్ పార్టీని ప టిష్టం చేయడంలో అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యూదుడని అన్నారు. ఫ్లోరైడ్ తో బాధపడుతు న్న నల్లగొండ జిల్లా ప్రాంతం ప్రజల ను కాపాడ డానికి గోదావరి జలాల ను తుంగతుర్తి ప్రాంతానికి తీసుకు వచ్చిన గొప్ప నాయకుడు దామో దర్ రెడ్డి అని అన్నారు.

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం లింగాల గ్రామంలో జన్మించిన దా మోదర్ రెడ్డి ఖమ్మం జిల్లా ఇటు ఉ మ్మడి నల్లగొండ జిల్లాలో సైతం అ త్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తి అ ని అన్నారు.దివంగత నేత దామో దర్ రెడ్డి సోదరుడు రామిరెడ్డి వెంక టరెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ కోసం కృ షి చేసిన వ్యక్తి అని ఇద్దరు సోదరు లు జోడెడ్ల మాదిరిగా కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేశారని అన్నారు. తుంగతుర్తి ప్రాంతం సూర్యాపేట ప్రాంతం అభివృద్ధి చెందింది అంటే అది దామోదర్ రెడ్డి కృషి వళ్ళని అన్నారు. దామోదర్ రెడ్డి వేసిన కాంగ్రెస్ పార్టీ బీజాలు అత్యంత పటిష్టంగా ఉండ డం వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నుండి ఒక్క రూపాయి కూ డా ఖర్చు పెట్టని మందుల సా మేల్ 50 వేల మెజారిటీతో గెలు పొందాడని ఆ ఘనత దామోదర్ రెడ్డి దేనని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చిన కాం గ్రెస్ పార్టీని గెలిపించడానికి దామో దర్ రెడ్డి ముందుండేవారిని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృ షి చేసిన వ్యక్తి దామోదర్ రెడ్డి అని అభివర్ణించారు.

దామోదర్ రెడ్డి లేని లోటు కాంగ్రెస్ పార్టీలో తీర్చలేనిది అని కమిట్మెంట్ తో కూడిన గొప్ప నాయకుడు కాంగ్రె స్ సిద్ధాంతాన్ని ప్రగాఢంగా నమ్మిన వ్యక్తి అని అన్నారు. దామోదర్ రెడ్డి మృతి పట్ల ఏఐసిసి అగ్ర నాయకు లు సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖ ర్గే ,రాహుల్ గాంధీలు, ప్రత్యేకంగా సంతాపం తెలిపారని వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన సందేశాన్ని వారికి అందిస్తున్నాన న్నారు. దామోదర్ రెడ్డి కుటుం బా నికి రాజకీయంగా అన్ని విధాల అ టు ఎఐసిసి ఇటు రాష్ట్ర కాంగ్రెస్ పా ర్టీ తోడుగా ఉంటుందని అన్నారు.







అలాగే ఎన్నో ఉద్యమాలు చేసి తుంగతుర్తి ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకువచ్చిన అపర భగీరధులు దామోదర్ రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు నామకరణం చేస్తున్నట్లు వేలాది మంది ప్రజల హర్షద్వారాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిం చారు .దామోదర్ రెడ్డి ఆశయ సా ధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సంతాప స భలో మంత్రులు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, ఉత్తంకు మార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరె డ్డి ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీని యర్ కాంగ్రెస్ నాయకుడు కుందూ రు జానారెడ్డి, వి. హనుమంత రా వు, దివంగత నేత దామోదర్ రెడ్డి తనయుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి లతో పాటు పలువురు ఎంపీ లు, ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్య కాం గ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వివేక్ వర్సస్ అడ్లూరి

**ముగిసిన వివాదం మళ్లీ తెరపైకి!**

**నాపై కావాలనే మంత్రి అడ్లూరి విమర్శలు**

**ఆయన్ను రాజకీయాల్లో ప్రోత్సహించింది కాకానే**

**అడ్లూరితో నాకు విభేదాల్లేవు: మంత్రి వివేక్**

**వివేక్ పార్టీ నేతల సమక్షంలో మాట్లాడాల్సింది**

**ఆయన కుమారుడిని గెలిపించింది మేం కాదా?**

**ఇక అధిష్ఠానమే చూసుకుంటుంది: అడ్లూరి**





**నిజామాబాద్ :** మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామి మధ్య సమసిపోయిందనుకున్న వివాదం మళ్లీ రాజుకుంది. జూబ్లీహిల్స్‌లో ప్రెస్‌మీట్ సందర్భంగా చోటుచేసుకున్న ఘటనపై అడ్లూరి చేసిన వ్యాఖ్యలను వివేక్ తాజాగా మరోసారి ప్రస్తావించడమే ఇందుకు కారణమైంది. ఆదివారం ని జా వ మా బా ద్ లో నిర్వహించిన మాలల ఐక్య సదస్సుకు మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, అయినా ఉద్దేశపూర్వకంగానే తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. తాను మాలల కోసం పోరాటం చేస్తుంటే.. కొందరు కావాలనే కుట్రలు చేస్తూ సోషల్ మీడియా వేదికగా తనను అవమానించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మంత్రిగా తన పని తాను చేసుకుపోతున్నానని, మంత్రి అడ్లూరి విషయంలో అనవసరంగా తన పేరును ప్రచారం చేశారని వాపోయారు. తనది మాల జాతి అంటూ మంత్రి అడ్లూరి విమర్శిస్తున్నారని, కానీ.. ఆయనను రాజకీయంగా ప్రోత్సహించింది తన తండ్రి వెంకటస్వామి (కాకా) అనే విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడుతున్నామని, తాను ఇన్‌చార్జి అయ్యాక అక్కడ కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని వ్యాఖ్యానించారు. కాగా, మంత్రి వివేక్ వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వెంటనే స్పందించారు. ముగిసిన వివాదాన్ని వివేక్ మళ్లీ తెరపైకి తెచ్చారని, ఈ అంశాన్ని ఇక అధిష్ఠానం చూసుకుంటుందని అన్నారు. ఆదివారం రాత్రి జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఆయన మీడియాతో మాట్లాడారు. మాలలను గౌరవించిందెవరో అందరికీ తెలుసునని, ఎవరు ఎవరిని అవమానిస్తున్నారో చర్చకు సిద్ధమని చెప్పారు. మంత్రి వివేక్ కుమారుడిని ఎంపీగా గెలిపించింది తాము కాదా? అని ప్రశ్నించారు. గతంలో వివేక్ తండ్రి అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ ఇచ్చారనడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. "ఏదైనా మన పార్టీ నేతల సమక్షంలో అంతర్గతంగా మాట్లాడితే బాగుండేది" అని వ్యాఖ్యానించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
13 అక్టోబర్
2025




# టీటీడీ టికెట్లు వాట్సాప్‌లో ఇలా చిటికెలో బుక్ చేసుకోండి..



తిరుమల, రోమింగ్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ సర్కారు వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించి అనేక రకాల సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే. క్రమంగా మరిన్ని సేవలను ఇందులో చేర్చుతున్నారు. తాజాగా, టీటీడీకి సంబంధించి నాలుగు సేవలను వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి తెచ్చారు. స్లాటెడ్ సర్వదర్శన టోకెన్ సెంటర్స్ సమాచారంతో పాటు ప్రస్తుతం ఎన్ని టికెట్లు అందుబాటులో ఉన్నాయి? సర్వ దర్శనం క్యూలైన్ ఏ మే-రకు ఉంది? శ్రీవారి దర్శనానికి ఎన్ని గంటలు పడుతోంది? శ్రీవాణి టికెట్లకు సంబంధించిన సమాచారం వంటివి దీని ద్వారా భక్తులు తెలుసుకోవచ్చు. రూమ్స్ కోసం డిపాజిట్ రీఫండ్ వివరాల వంటి సమాచారం కూడా అందుకోవచ్చు.

**టికెట్లు ఇలా బుక్ చేసుకోవచ్చు..**

- 9552300009 వాట్సాప్ నంబర్‌ను మీ మొబైల్‌లో సేవ్ చేసుకోండి.
- వాట్సాప్ తెరిచి ఆ నంబర్‌కు "హాయ్" మెసేజ్ పంపండి.
- మీకు కావాల్సిన సేవలను ఎంచుకోండి
- అందుబాటులో ఉన్న ఆప్షన్ల నుంచి "ఆలయ బుకింగ్ సేవలు" ఎంచుకోండి.
- దర్శన టిక్కెట్లు, సేవా రిజర్వేషన్లు, వసతి, ఇతర సేవలను బుక్ చేసుకోవడానికి చాట్‌బాట్ సూచనలు ఇస్తుంది.
- స్లాటెడ్ సర్వదర్శనంతో పాటు సర్వ దర్శనం, శ్రీవాణి

# యాదగిరిగుట్టలో భక్తుల సందడి

## ధర్మదర్శనానికి 3 గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం

## ఆదివారం ఆలయానికి రూ.49.68 లక్షల ఆదాయం



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. భక్తుల కోలాహలం కారణంగా దర్శన, ప్రసాద క్యూలైన్లు, క్యూకాంప్లెక్స్, ప్రధానాలయ ప్రాంగణాలు కిటకిలాడాయి. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి, వ్రత మండపంలో సత్యదేవుడికి వ్రత పూజలు నిర్వహించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. రద్దీ కారణంగా స్వామివారి ధర్మ దర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టింది. ఇక ఆలయంలో నిర్వహించిన నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమంలో భక్తులు పాల్గొని తరించారు. ఇదిలా ఉండగా ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపు సేవలో ముగిశాయి. భక్తులు జరిపించిన నిత్య పూజలు, నిత్య కైంకార్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.49,68,644 ఆదాయం వచ్చింది. ప్రసాద విక్రయం ద్వారా రూ.18,21,600, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ.6.34 లక్షలు, వీఐపీ దర్శనాల ద్వారా రూ.9 లక్షలు, బ్రేక్ దర్శనాలతో రూ.3,68,100 ఇన్‌కమ్ వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.





# విదేశాల్లో నారసింహుడి కల్యాణం పేరుతో డబ్బులు దండుకుంటున్నరు

**యాదగిరిగుట్ట బీజేపీ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్**




యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: విదేశాల్లో లక్ష్మీనరసింహస్వామి కల్యాణం పేరుతో ఆలయ అధికారులు గత నాలుగేళ్ల నుండి భారీగా డబ్బులు దండుకుంటున్నారని యాదగిరిగుట్ట బీజేపీ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ తీవ్రంగా ఆరోపించారు. ఆదివారం యాదగిరిగుట్టలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్ట ఆలయ ప్రాశస్త్యం విశ్వవ్యాప్తం చేయడం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రభుత్వ అనుమతితో విదేశాల్లో నారసింహుడి కల్యాణాలు జరుపుతున్నామని చెప్తున్న ఆలయ అధికారులు.. విదేశాల్లో స్వామివారి కల్యాణం వల్ల ఆలయానికి వచ్చిన ఆదాయ వివరాలను ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. గత రెండు నెలల వ్యవధిలోనే రెండు దఫాలుగా విదేశాల్లో కల్యాణాలు జరిపారని, మొదట దఫాలో ఆలయ ఏఈవో గజవెల్లి రఘు ఆధ్వర్యంలో ఒక బృందం వెళ్లి రాగా.. ఆలయ డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో మరో బృందం ప్రస్తుతం యూకేలో పర్యటిస్తోందన్నారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానం సహా దేశంలో ఏ ఆలయాలు విదేశాల్లో దేవుళ్ల కల్యాణాలు నిర్వహించడం లేదని, కేవలం యాదగిరిగుట్ట దేవస్థాన అధికారులు మాత్రమే తరచూ విదేశాలకు వెళ్లి నారసింహుడి కల్యాణాలు నిర్వహించడంలో ఆంతర్యమేంటని సందేహం వ్యక్తం చేశారు. నారసింహుడి ఉత్సవమూర్తుల విగ్రహాలను సముద్రాలు దాటించి విదేశాలకు తీసుకెళ్లడం ఆగమ శాస్త్రానికి విరుద్ధమని, అయినా కల్యాణాల పేరుతో స్వామివారి విగ్రహాలను విదేశాలకు ఎలా తీసుకెల్తారని ప్రశ్నించారు. స్వామివారి కల్యాణం పేరుతో ఆలయ అధికారులు, అర్చకులు విదేశాల్లో జల్సాలు చేసిన ఫొటోలు, వీడియోలు బయటికొచ్చాయని, గతంలో అయితే స్వామివారి విగ్రహాలను కారు సీట్లో సీటు బెల్ట్ పెట్టి తరలించి అపవిత్రం చేశారని మండిపడ్డారు. నిజంగా యాదగిరిగుట్ట టెంపుల్ గురించి ప్రచారం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే.. యాదగిరిగుట్ట గురించి తెలియని పక్క రాష్ట్రాల్లో స్వామివారి కల్యాణాలు నిర్వహించాలని సూచించారు. జల్సాలు చేయడానికి, అక్రమ దారిలో డబ్బులు వెనకేసుకోవడానికే విదేశాల్లో స్వామివారి కల్యాణాలు నిర్వహిస్తున్నారే తప్ప హిందూ ధర్మంపై ప్రేమతో కాదన్నారు. ప్రతి ఏటా స్వామివారి కల్యాణాల పేరుతో విదేశాలకు వెళ్తున్న ఆలయ డీఈవో భాస్కర్ శర్మ, ఏఈవో రఘు బాబు ఆస్తులపై వెంటనే విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి భానుచందర్, కార్యదర్శి సురేష్, సత్యనారాయణ, సీనియర్ నాయకులు అశోక్, మల్లేష్ గౌడ్, నాయకులు రాజిరెడ్డి, నరేష్, బుచ్చిబాబు, లక్ష్మయ్య, శ్రీశైలం, నవీన్ ఉన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు: హైడ్రాకు ఫిర్యాదు

**ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి**



ఏఎస్ రావునగర్, అక్టోబర్ 12 :(రోమింగ్ న్యూస్): ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని 199/1, 376 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాల విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. లావణ్య పట్టా పేరుతో ప్రభుత్వ భూమి ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆమె తెలిపారు. జమ్మిగడ్డ మారుతి నగర్ లో ఎకరంన్నర ప్రభుత్వ స్థలంలో చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఇందులో ఇప్పటికే కొన్ని డూప్లెక్స్ ఇండ్లు నిర్మిస్తున్నారని, ప్రస్తుతం దాదాపు 12 గుంటల భూమి మిగిలి ఉందన్నారు. ఈ విషయమై కాప్రా తహసిల్దార్ సుచరిత కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ స్థలంలో అక్రమార్కులు యదేచ్ఛగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారని ఆమె అన్నారు. ఈ విషయంలో తగిన విచారణ జరిపి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని ఆమె కోరారు.

# కంఠ మహేశ్వరుడి స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడుతాం..



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్ : ఆదిమ కాలంలో కల్లుగీత వృత్తికి అండగా నిలిచిన కంఠమహేశ్వరుడి స్ఫూర్తితో నేడు గీత కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. ఈరోజు యాదగిరిగుట్టలో జరిగిన సమావేశంలో వారితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, వి వెంకట నరసయ్య ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద నివారణ కోసం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచం పథకం నత్తనడక నడుస్తుందని వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిలో ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టాలన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం యాదగిరిగుట్టలో జరిగిన రాష్ట్ర మహాసభల సందర్భంగా వేలాదిమంది గీత కార్మికులు హక్కుల కోసం ఐక్యమత్యంగా కదలి వచ్చారని సూర్యాపేటలో జరిగే నాలుగవ మహాసభకు కూడా అదే స్ఫూర్తితో తరలిరావాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన చౌటుప్పల్లో జరిగే జిల్లా మహాసభ జయప్రదం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి యాదగిరి పల్లి గ్రామ సొసైటీల అధ్యక్షులు సభ్యుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు జిల్లా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ మాజీ చైర్మన్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శ్రీ శ్రీమతి ఎరుకల సుధా హేమెంధర్ గౌడ్. గుట్ట మండల గౌరవ అధ్యక్షులు ఎరుకల ఏమేందర్ గుట్ట మండల అధ్యక్షులు కోల వెంకటేష్ గౌడ్ గుండ్లపల్లి సొసైటీ అధ్యక్షులు గంధమల్ల ఉపేందర్ గౌడ్ యాదగిరి పల్లి సొసైటీ అధ్యక్షులు సీస కృష్ణ గౌడ్. తుర్కపల్లి మండల అధ్యక్షులు మారగోని శ్రీరామమూర్తి. నాయకులు మచ్చ నరసింహ

# భర్త, అడ్వొకేట్‌పై చర్యలు తీసుకోండి

**యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన భార్య భవిత**

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: వ్యక్తిగత, కుటుంబ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగానే కాకుండా తన వ్యక్తిగత జీవితం అబాసు పాలయ్యేలా సోషల్ మీడియా ప్లాట్‌ఫారంలో వీడియోలు పోస్ట్ చేసి 'క్యారెక్టర్ అసాసినేషన్'కు పాల్పడుతున్న భర్త కొన్నె బాలరాజు, విమెన్ అడ్వొకేట్ నేహాపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని బాధిత భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన ఆదివారం యాదగిరిగుట్టలో చోటు చేసుకుంది. పీఎస్ లో కంప్లైంట్ చేసిన అనంతరం మీడియాతో బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామానికి చెందిన గజం భవితకు జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశాపురం గ్రామానికి చెందిన కొన్నె బాలరాజుతో 2016లో వివాహం జరగగా, ప్రస్తుతం వారికి ముగ్గురు ఆడపిల్లలు సంతానం ఉన్నారు. కాగా పెళ్ళి జరిగిన మొదటి రోజు నుండే భర్త తనను అనుమానిస్తూ చిత్రహింసలు పెడుతుండేవాడు. ముగ్గురు ఆడపిల్లలు పుట్టారని భర్త బాలరాజుతో పాటు భర్త కుటుంబ సభ్యులు చిత్రహింసలు పెడుతూ వచ్చారు. దీంతో ఆగస్ట్ 22న యాదగిరిగుట్ట పీఎస్ లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు పిలిపించి భార్యభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. అయినా భర్త నుండి వేధింపులు కొనసాగుతుండడంతో బాధిత భార్య గుట్ట పోలీసులను ఆశ్రయించగా.. గృహహింస చట్టం కింద సీఐ భాస్కర్ కేసు ఫైల్ చేశారు. దీంతో భార్యపై కోపం పెంచుకున్న భర్త.. భార్య పేరుపై సోషల్ మీడియా అకౌంట్లు క్రియేట్ చేసి భార్య స్నేహితులు, కుటుంబ సభ్యులకు ఫ్రెండ్ రిక్వెస్టులు పెడుతూ క్యారెక్టర్ అసాసినేషన్ కు పాల్పడుతున్నాడు. దీంతో బాధిత భార్య ఈ నెల 9న యాదగిరిగుట్ట పీఎస్ లో మరో ఫిర్యాదు చేసింది. కాగా వారం రోజుల క్రితం నేహ అనే అడ్వొకేట్ తో కలిసి యాదగిరిగుట్ట పీఎస్ కు వచ్చిన భర్త.. పీఎస్ ఎదుట అడ్వొకేట్ నేహాతో కలిసి భార్యకు మద్దతుగా నిలిచిన గ్రామ పెద్దమనుషులను, భార్య కుటుంబ సభ్యులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఓ వీడియో చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వైరల్ చేశారు. విషయం తెలుసుకున్న భార్య ఆదివారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు వచ్చి మళ్లీ ఫిర్యాదు చేసింది. తోటి మహిళగా తనకు అండగా ఉండాల్సిన నేహ అనే మహిళా అడ్వొకేట్.. తాను చెప్పు చేశానని అర్థం వచ్చేలా తన భర్త బాలరాజుతో కలిసి వీడియో చేసి 'అడ్వొకేట్ నేహ' అనే అకౌంట్ నుండి సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసిందని, అడ్వొకేట్ నేహాపై కేసు నమోదు చేయాలని బాధిత భార్య భవిత పోలీసులకు ఆధారాలు సమర్పించారు. భర్త బాలరాజు, అడ్వొకేట్ నేహాపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా తన వ్యక్తిగత జీవితానికి భంగం కలిగేలా వీడియో చేసిన అడ్వొకేట్ నేహాపై బార్ కౌన్సిల్ అసోసియేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధిత భార్య భవిత స్పష్టం చేశారు.

**భర్తపై ఎరాస్మెంట్ కేసు నమోదు చేశాం : యాదగిరిగుట్ట టౌన్ సీఐ భాస్కర్**

భార్యభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చినా భార్య భవితపై భర్త బాలరాజు వేధింపులు ఆపకపోవడంతో.. భార్య ఫిర్యాదు మేరకు భర్త బాలరాజుపై గృహ హింస చట్టం కింద కేసు నమోదు చేశామని యాదగిరిగుట్ట టౌన్ సీఐ భాస్కర్ తెలిపారు. భర్తపై భార్య కేసు పెట్టిందనే కోపంతో నేహ అనే అడ్వొకేట్ తో కలిసి భర్త బాలరాజు ఓ వీడియో చేసి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి తన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించాడని.. భార్య భవిత ఆదివారం ఫిర్యాదు చేసిందని సీఐ భాస్కర్ తెలిపారు. దీనిపై విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
13 అక్టోబర్
2025



# కారు కావాలా.. బుల్డోజరా?

**ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ దక్కకుండా ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి**

**లేదంటే రేవంత్ సర్కారు మరింత రెచ్చిపోతది**

**తగిన బుద్ధి చెప్తేనే కాంగ్రెస్ పార్టీకి సోయి వస్తది**

**ఈసారి మోకా మిస్ అయితే మళ్లీ దొరకదు**

**కమలం పార్టీ పూజకు పనికి రాని పువ్వు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్**

**తెలంగాణభవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేత చెర మహేశ్**





**హైదరాబాద్ :** కారు కావాలో, బుల్డోజర్ కావాలో జూబ్లీహిల్స్ ప్రజలు నిర్ణయించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విజ్ఞప్తిచేశారు. ప్రజావికాసానికి, అభివృద్ధికి కారు సంకేతమైతే, విధ్వంసానికి, వినాశనానికి బుల్డోజర్ ఉదాహరణ అని చెప్పారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఒక్క ఇటుక పేర్చలేదు కానీ, పేదల ఇండ్లను మాత్రం ఈ కాంగ్రెస్ సర్కారు కూల్చివేస్తున్నదని విమర్శించారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ రాకుండా సురుకు పెడితేనే సోయి వస్తదని చెప్పారు.

రెండేండ్లలో ఏమి చేయకపోయినా ప్రజలు గెలిపించారు కాబట్టి ఇచ్చిన ఏ హామీ కూడా నెరవేర్చకుండా మరింత రెచ్చిపోతుదని అన్నారు. కమలం పార్టీ పూజకు పనికి రాని పువ్వులాంటిదని ఎద్దేవా చేశారు. తెలంగాణభవన్‌లో తన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేటకు చెందిన బీజేపీ సీనియర్ నేత చెర మహేశ్, ఆయన అనుచరులకు పార్టీ కండువాలు కప్పి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూ బ్లీహిల్స్ ఎన్నికతో కాంగ్రెస్ సర్కార్‌కు గుణపా ఠం చెప్పాలని చెప్పారు. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెప్తున్న రాష్ట్రంలో రెండేండ్లుగా అధికారంలో ఉన్నది ఎవరో ఆ పార్టీ నేతలే చెప్పాలని ప్రశ్నించారు. గతంలో దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందని నిలదీశారు.

**కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మోరీలో వేసినట్టే**

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మోరీలో వేసినట్టేనని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు బాగా సంపాదించారని, అక్రమ మార్గంలో గెలవడానికి విశ్వప్రయత్నాలు చేస్తారని ఆయన చెప్పారు. రెండేండ్లలో సంపాదించిన అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్‌లో ఖర్చుపెడతారని, ఒక్కో ఓటుకు రూ.10 వేలు ఇవ్వొచ్చని ఆరోపించారు. ఆ డబ్బులు తీసుకొని బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే మోరీలో వేసినట్టేనని స్పష్టంచేశారు. హైదరాబాద్‌లో తిరిగి అభివృద్ధి గాడిన పడాలంటే కేసీఆర్ తిరిగి రావాల్సిందేనని, అది జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నుంచే మొదలు కావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు అమలుకాకపోవడంతో ప్రభుత్వంపై ప్రజ లు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతేనే నెలకు రూ.4 వేల పెన్షన్లు వస్తాయని, ఆ పార్టీ ఎన్నికల కోసం చెప్పిన హామీలన్నీ అమలు అవుతాయని చెప్పారు.

**రెండేండ్లలో ఒక్కటంటే ఒక్క పనీ చేయలేదు**

అరచేతిలో వైకుంఠం చూపించి గద్దెనెకిన కాంగ్రెస్ సర్కారు.. ఈ రెండేండ్లలో ఒకటంటే ఒక మంచి పని కూడా చేయలేకపోయిందని కేటీఆర్ విమర్శించారు. 'ఒక ఇల్లు కట్టలేదు. ఒక ఇటుక పెట్టలేదు. కానీ రెండు లక్షల 30 వేల కోట్ల రూపాయల అప్పులు మాత్రం చేసింది. గరీబోళ్ల ఇండ్లు ఎకడుంటే అకడికి రేవంత్‌రెడ్డి బుల్డోజర్లు పంపించి పేదల ఇండ్లు కూలగొట్టిస్తున్నడు. కోర్టులు, చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఇవేవీ చూడకుండా పేదల ఇండ్లపైకి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బుల్డోజర్లను నడిపిస్తున్నది. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనిస్తలేదు. బండ్లను కూడా తోసేస్తున్నది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు డిపాజిట్ గల్లంతు చేయకపోతే మరింత రెచ్చిపోతది' అని కేటీఆర్ హెచ్చరించారు.

**మోసం రేవంత్‌రెడ్డి నైజం**

మోసం చేయడం రేవంత్‌రెడ్డి నైజమని, నమ్మినోళ్లను మోసం చేయడం సులభమని ఆయనే స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. అన్నీ తెలిసి కూడా బీసీ రిజర్వేషన్ల అంశంలో రేవంత్‌రెడ్డి మోసం చేశారని విమర్శించారు. పార్లమెంట్‌లో చేయాల్సిన చట్టం అసెంబ్లీలో చేస్తే చెల్లదని తెలిసినా, ఇచ్చిన జీవోను కోర్టు కొట్టేస్తుందని తెలిసి కూడా బీసీ రిజర్వేషన్ల పేరుతో నాటకాలు ఆడి మోసం చేశారని మండిపడ్డారు. అజారుద్దీన్‌కు ఇస్తామని చెప్పిన ఎమ్మెల్సీ కూడా ఆయనకు రాదని తెలుసు, కానీ ఆయనను కూడా రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. తాజాగా షేక్‌పేటలో ఆర్మీ స్థలం అని తెలిసి కూడా ముస్లింలకు శ్మశాన వాటిక కోసం ఇస్తున్నట్టు మోసం చేశారని, ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండేండ్లలో ఒకటంటే ఒక పనిచేయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేవలం కేసీఆర్ నామం జపం చేసి కాలం గడిపేస్తున్నారని విమర్శించారు.

**ఈ మోకా మిస్ అయితే మళ్లీ దొరకదు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మోకా మిస్ అయితే మళ్లీ జీహెచ్‌ఎంసీ ఎన్నికల దాకా మనకు అవకాశం లే దని, కాంగ్రెస్‌ను భయపెట్టాలంటే డిపాజిట్లు రాకుం డా ఓడించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వరుసలు కలుపుతూ ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను ఆరు గ్యారెంటీలపై నిలదీయాలని కోరారు. బాకీ కార్డు చూపించి మా తులం బంగారం ఎప్పుడిస్తున్నరు? మా స్కూటీలు ఎప్పుడిస్తరు? మా 2,500 ఎప్పుడిస్తరు? అని కాంగ్రెస్ నేతల్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. పువ్వు పార్టీ పూజకు పనికిరాని పువ్వు అని ఎద్దేవా చేశారు. ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేస్తే వేస్ట్ అయిపోతదని సూచించారు.

కేసీఆర్ పదేండ్లలో కేవలం హైదరాబాద్‌లోనే 42 ఫ్లైఓవర్లు కట్టారని, షేక్‌పేట ఫ్లైఓవర్ కూడా కేసీఆర్ హయాంలోనే నిర్మించారని గుర్తుచేశారు. ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినట్టుగా బీఆర్ఎస్ నేతలు అందరూ కలిసికట్టుగా మెలిసి సునీతాగోపీనాథ్‌ను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, నాయకులు ముఠా జయసింహ, పుట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, పుంజాల శ్రీశైలం బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఇంతియాజ్, సోఫి యా సిద్దిఖీ, మసీఉల్లాఖాన్, మోహిద్‌ఖాన్, వహీద్ అడ్వకేట్, ఆజంఅలీ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచే నామినేషన్లు

**ఒకే ఇంటి నంబర్ 43 ఓట్లు**

**సామాజిక మాధ్యమాల్లో జూబ్లీహిల్స్ ఓటరు జాబితా ఫొటోలు వైరల్**

**విచారణకు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశం**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ నేడే**

**21 దాకా నామినేషన్ల దాఖలుకు చాన్స్**

**15న సునీత, 17న నవీన్ నామినేషన్లు**

**హైదరాబాద్ సిటీ:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఆ నియోజకవర్గ ఓటర్ జాబితాలో ఓ ఇంటి నంబర్‌పై ఏకంగా 43 మంది ఓటర్లు ఉండటం చర్చనీయాంశమైంది. యూసుఫగూడ డివిజన్ కృష్ణానగర్‌లోని 8-3-231/బీ/160 ఇంటి నంబర్‌పై 43 మంది పేర్లు నమోదు చేశారు. వీరిలో చాలా మంది 30-40 ఏళ్లలోపు వారే ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ఓటర్లు 3.85 లక్షలు ఉండగా.. ఇటీవల ప్రకటించిన తుది జాబితా మేరకు ఓటర్ల సంఖ్య 3.98 లక్షలకు పెరిగింది. తుది దశ పరిశీలనలోని దరఖాస్తుల సంఖ్య కలిపితే ఓటర్ల సంఖ్య 4 లక్షలు దాటుతుందని అధికారులు చెబుతున్నారు. అయుతే ఒకే ఇంటి నంబర్‌పై 43 మంది ఓటర్లున్న ఓటర్ జాబితా ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దీనిపై దృష్టి సారించిన జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్.. ఎన్నికల విభాగం అధికారులను విచారణకు ఆదేశించారు. దీంతో ఆ చిరునామాలో అపార్ట్‌మెంట్ ఉందా..? ఇండిపెండెంట్ నివాసమా..? ఎన్ని కుటుంబాలున్నాయి..? జాబితాలో పేరున్న వాళ్లు అక్కడుంటున్నారా.. లేదా..? అన్నది అధికారులు పరిశీలించనున్నారు.

# వాదనలు వినిపించడంలో.. కాంగ్రెస్ ఫెయిల్

**హైకోర్టులో సమర్థంగా పోరాడని రేవంత్ సర్కారు**

**ఈ విషయంలో కేంద్ర మంత్రిగా ఉన్నా నేనేం చేయగలను**

**మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే ఉన్నా ఏం చేయలేకపోయాం**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి విషయంలో ముగ్గురు పేర్లతో అధిష్టానానికి జాబితా**

**మీడియాతో ఇష్టాగోష్టిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కేసులో హైకోర్టులో సమర్థ వాదనలు వినిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్నంత మాత్రాన రిజర్వేషన్లపై తానేం చేయగలనని ప్రశ్నిం చారు. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా రాష్ట్రపతి కూడా ఏమీ చేయలేరని, మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఏమీ చేయలేకపోయామని గుర్తుచేశారు. మహారాష్ట్ర స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాక బీసీ రిజర్వేషన్లపై వ్యతిరేకంగా తీర్పు వచ్చిందన్నారు. రిజర్వేషన్లపై 50శాతం పరిమితి పెట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనని, ఈ 50శాతం పరిమితిపై వాదనల్లో గతంలో, ప్రస్తుతం హైకోర్టు లో వాదనలు వినిపించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిని ఎంపిక చేసేందుకు ముగ్గురు పేర్లతో అధిష్టానా నికి జాబితా పంపించామని కిషన్రెడ్డి తెలిపారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమా వేశం తర్వాత అభ్యర్థిని అధిష్టానం ప్రకటిస్తుందన్నారు. ఈ విషయమై ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు.







# మోదీకి ట్రంప్ ఆహ్వానం

**'గాజా శాంతి' సమావేశానికి రావాలని పిలుపు**

**ఈజిప్టు అధ్యక్షుడు అల్-సిసి నుంచీ ఆహ్వానం**

**నేడు 20కి పైగా దేశాధినేతల సమక్షంలో ఒప్పందం**

**భారత్ తరఫున కేంద్ర మంత్రి కేవీ సింగ్ ప్రాతినిధ్యం**

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** ఈజిప్టులో సోమవారం జరగనున్న గాజా శాంతి ఒప్పంద కార్యక్రమానికి హాజరు కావాలని ప్రధాని మోదీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసి ఆహ్వానించారు. కార్యక్రమానికి చివరి నిమిషంలో శనివారం మోదీకి ఆహ్వానం అందిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే గాజా స్ట్రిప్‌లో యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ పాల్గొంటారని వెల్లడించాయి. ఈజిప్టు అధ్యక్ష ప్రతినిధి తెలిపిన వివరాల ప్రకారం.. ట్రంప్, అబ్దేల్ ఫత్తాహ్ అల్-సిసి అధ్యక్షతన 20కి పైగా దేశాల నాయకుల సమక్షంలో సోమవారం మధ్యాహ్నం షర్మ్-ఎల్ షేక్‌లో గాజా శాంతి ఒప్పందం జరగనుంది. ఈ కార్యక్రమానికి ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఇటలీ ప్రధాని మెలోనీ, స్పెయిన్ ప్రధాని సాంచెజ్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ తదితర నాయకులు హాజరు కానున్నారు.

# జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా దీపక్‌రెడ్డి

**పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో నిర్ణయం**

**పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదముద్ర!**

**ఏ క్షణమైనా ప్రకటన వెలువడే అవకాశం**



**న్యూఢిల్లీ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా దీపక్‌రెడ్డి పేరును పార్టీ జాతీయ నాయకత్వం ఎంపిక చేసినట్టు సమాచారం. ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోగా, పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోద ముద్ర వేసినట్టు తెలిసింది. జూబ్లీహిల్స్‌లో పోటీ కోసం దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, పద్మ పేర్లతో కూడిన జాబితాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు శనివారమే పార్టీ జాతీయ నాయకత్వానికి అందించారు. ఆదివారం

జరిగిన కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో దీనిపై చర్చించారు. నియోజకవర్గంలో లక్ష మంది ముస్లిం ఓటర్లు ఉన్న నేపథ్యంలో.. బీజేపీ నుంచి ఎవరిని పోటీపెడితే బాగుంటుందన్న దానిపై కసరత్తు చేసినట్టు తెలిసింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో పోటీచేసిన మాధవీలత అభ్యర్థిత్వం అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్టు సమాచారం. తర్వాత ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఆదివారం జరిగిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశం జరిగింది. ఇందులోనూ దీపక్‌రెడ్డి వైపే మొగ్గుచూపినట్టు తెలిసింది. ఏక్షణమైనా ప్రకటన చేయవచ్చని పార్టీవర్గాలు వెల్లడించాయి.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
13 అక్టోబర్
2025



# అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు

**పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం**

**అమ్మాయిలు రాత్రి వేళల్లో బయట తిరగవద్దని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్య**

**ఇలాంటి నేరాలపై తమది జీరో టాలరెన్స్ విధానమని స్పష్టీకరణ**

**ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**విషయంపై స్పందించిన జాతీయ మహిళా కమిషన్, నివేదికకు ఆదేశం**



కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అమ్మాయిలు, ముఖ్యంగా హాస్టళ్లలో ఉండే విద్యార్థినులు రాత్రి వేళల్లో బయటకు వెళ్లకపోవడం మంచిదని ఆమె సూచించారు. అయితే, ఇలాంటి కిరాతక ఘటనల పట్ల తమ ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఆదివారం కోల్‌కతా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ, “బయటి రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి వస్తున్నారు. రాత్రిపూట ఎవరు ఎక్కడికి వెళుతున్నారో పోలీసులకు తెలియదు. ప్రతి ఇంటికీ వెళ్లి పోలీసులు కాపలా కాయలేరు కదా. రాత్రి 12:30 గంటలకు బయటకు వెళ్లినప్పుడు ఏదైనా జరిగితే...! మేము ఆ ఘటనను ఖండిస్తున్నాం. ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ అందరికీ ఉంది, కానీ జాగ్రత్తగా ఉండాలి” అని మమతా బెనర్జీ అన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యానికి కూడా బాధ్యత ఉంటుందని ఆమె గుర్తుచేశారు.

### అసలేం జరిగింది?

ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన ఓ యువతి దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె తన స్నేహితుడితో కలిసి భోజనం కోసం కాలేజీ క్యాంపస్ బయటకు వెళ్లింది. ఆ సమయంలో బైక్‌లపై వచ్చిన కొందరు యువకులు వారిని వెంబడించి, అసభ్యంగా ప్రవర్తించారు. విద్యార్థిని స్నేహితుడిని బెదిరించి పంపించివేసి, ఆమెను సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె మొబైల్ ఫోన్ కూడా లాక్కుని పడేశారు.

కాసేపటి తర్వాత ఆ స్నేహితుడు మరికొందరితో కలిసి అక్కడికి చేరుకోగా, విద్యార్థిని గాయాలతో కిందపడి ఉండటాన్ని గమనించి ఆసుపత్రికి తరలించారు. కాలేజీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటనకు సంబంధించి షేక్ రియాజుద్దీన్, అపు బౌరి, ఫిర్దోస్ షేక్‌లను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు.

ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ (NCW) కూడా స్పందించింది. ఐదు రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని పశ్చిమ బెంగాల్ డీజీపీని ఆదేశించింది. విద్యార్థినికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మెడికల్ కాలేజీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

# ఆపరేషన్ బ్లూ స్టార్ తప్పే..

### కాంగ్రెస్ నేత చిదంబరం ఒప్పుకోలు



**న్యూఢిల్లీ:** పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయాన్ని స్వాధీనం చేసుకోవడానికి 1984లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ‘ఆపరేషన్ బ్లూ స్టార్ ‘తప్పుడు మార్గం’గా కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం అభివర్ణించారు. ఆ నిర్ణయానికి అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మూల్యం చెల్లించారని అన్నారు. ‘స్వర్ణ దేవాలయాన్ని స్వాధీనం చేసుకోవడానికి బ్లూ స్టార్ అన్నది తప్పుడు మార్గం’ అని అన్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో శనివారం జరిగిన ఒక సాహిత్య కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ‘అది ఆర్మీ, పోలీస్, ఇంటెలిజెన్స్, సివిల్ సర్వీస్ కలిసి తీసుకున్న సమిష్టి నిర్ణయం. దానికి ఒక్క ఇందిరా గాంధీనే నిందించ రాదు’ అని ఆయన అన్నారు. కాగా చిదంబరం వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రషీద్ అల్వీ ఖండించారు. బహుశా ఆయన ఒత్తిడిలో ఉండి బీజేపీ మార్గాన్ని ప్రతిధ్వనిస్తున్నారని విమర్శించారు.

# ఐదేళ్లలో 30 శాతం మహిళా ఉద్యోగులు

**న్యూఢిల్లీ:** రాబోయే ఐదేళ్లలో మహిళా ఉద్యోగుల సంఖ్యను 30 శాతానికి పెంచుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా లింగ వైవిధ్యాన్ని పెంచే వ్యూహాన్ని రూపొందించింది. తమ బ్యాంకులో ఫ్రంట్‌లైన్ సిబ్బందిని చూసినట్టయితే వారిలో మహిళలు 33% ఉన్నారని, మొత్తం సిబ్బందిని చూస్తే మాత్రం 27% మాత్రమే ఉన్నారని, లింగ వైవిధ్యాన్ని మరింత మెరుగుపరచాలనుకుంటున్నామని ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ (హెచ్‌ఆర్), చీఫ్ డెవల్‌పమెంట్ ఆఫీసర్ కిశోర్ కుమార్ పోలుదాసు చెప్పారు. పురుష, మహిళా ఉద్యోగుల శాతం లో ఈ వ్యత్యాసాన్ని తొలగించి మధ్యకాలికంగా 30% మహిళా సిబ్బంది లక్ష్యం చేరాలన్నది తమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఎస్‌బీఐలో ప్రస్తుతం 2.4 లక్షల మంది ఉద్యోగులున్నారు. బ్యాంకింగ్ రంగంలోనే కాకుండా దేశంలోని ఏ ఇతర సంస్థలో అయినా గరిష్ఠ ఉద్యోగుల సంఖ్య ఇదే. మహిళా ఉద్యోగుల సౌకర్యం కోసం తమ బ్యాంక్ క్రెష్ (శిశు రక్షణ కేంద్రం) అలవెన్స్, ఫ్యామిలీ కనెక్ట్ కార్యక్రమం, మాతృత్వ సెలవుల అనంతరం తిరిగి విధుల్లో చేరే మహిళలకు శిక్షణ, సిక్ లీవ్ పెంపు వంటి పలు సౌకర్యాలు కల్పిస్తున్నదని ఆయన వెల్లడించారు. మహిళలు తమ పూర్తి సామర్థ్యాలు వినియోగంలోకి తెచ్చేందుకు వీలుగా వారికి సంపూర్ణ సురక్షిత, సమ్మిళిత వాతావరణం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఎస్‌బీఐలో పూర్తిగా మహిళలే నిర్వహిస్తున్న బ్రాంచీల సంఖ్య 340కి పైగా ఉండడమే మహిళల పట్ల తమ చిత్తశుద్ధికి నిదర్శనమని కిశోర్ అన్నారు.

# ఎన్డీయే సీట్ల పంపకం ఖరారు

**బీహార్‌లో బీజేపీ, జేడీయూలు చెరి 101 స్థానాల్లో పోటీ**

**ఎల్‌జేపీ (ఆర్)కు 29 స్థానాలు**



**పాట్నా:** బీహార్ శాసన సభ ఎన్నికల కోసం ఎన్డీయే పక్షాల మధ్య సీట్ల పంపకం ఖరారైంది. మొత్తం నియోజకవర్గాలు 243 కాగా, బీజేపీ, జేడీయూ చెరి 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జేపీ (ఆర్) 29 స్థానాల్లో, ఆర్‌ఎల్‌ఎం, హెచ్‌ఏఎం (ఎస్) చెరి ఆరు స్థానాల్లో పోటీ చేయబోతున్నాయి. బీహార్ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ వివరాలను ఆదివారం ప్రకటించారు. సీట్ల కేటాయింపు ఫార్ములాను ఎన్డీయే పక్షాల నేతలు, కార్యకర్తలు స్వాగతించినట్లు తెలిపారు.

నేతల మధ్య చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయన్నారు. బీహార్ సిద్ధంగా ఉందని, మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటువుతుందని ఎక్స్ పోస్ట్‌లో తెలిపారు. ఇదిలా ఉండగా, ఎన్డీయే కూటమిలో పార్టీల బలాలు మారినట్లు కనిపిస్తున్నది. ఈసారి బీజేపీతో సమాన స్థానాల్లో జేడీయూ పోటీ చేస్తుండటమే దీనికి సంకేతం. బీజేపీ కన్నా ఎక్కువ స్థానాల్లో పోటీ చేయకపోవడం జేడీయూకు ఇదే మొదటిసారి.

### తక్కువగా చూస్తున్నారు.. పర్యావసానాలుంటాయి

సీట్ల పంపకంపై హెచ్‌ఏఎం (ఎస్) చీఫ్, కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీ సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, తమ పార్టీని తక్కువగా చూస్తున్నారని, దీని పర్యవసానాలు ఎన్డీయే పక్షాలపై ఉంటాయని హెచ్చరించారు. ఆయన మొదట్లో 15 స్థానాలను డిమాండ్ చేశారు. కానీ ఆరు స్థానాలు మాత్రమే దక్కించుకోగలిగారు.

### ఇండియా బ్లాక్‌లో విభేదాలు లేవు!

ప్రతిపక్ష ఇండియా బ్లాక్ పక్షాల మధ్య సీట్ల పంపకం విషయంలో పొరపొచ్చాలు లేవని ఆర్జేడీ ఎమ్మెల్యే భాయ్ వీరేంద్ర చెప్పారు. “అంతా బాగుంది. అంతా పూర్తయింది. సోమవారం మీడియా సమావేశం ఉంటుంది. అన్ని విషయాలు వెల్లడవుతాయి” అన్నారు.

# రోజుకు 17 కోట్ల సైబర్ దాడులు



**ముంబై:** దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీలపైనా సైబర్ కేటుగాళ్లు కన్నేశారు. తమ డేటా బ్యాంకుల్లోకి జొరబడి కీలక సమాచారం తస్కరించేందుకు లేదా తమ కార్యకలాపాలను స్తంభింప చేసేందుకు సైబర్ కేటుగాళ్లు రోజుకు 15 కోట్ల నుంచి 17 కోట్ల సార్లు దాడులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎసఈ) అధికారులు చెప్పారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో అయితే ఈ రోజువారీ దాడుల సంఖ్య 40 కోట్లకు చేరింది. అత్యాధునిక సాఫ్ట్‌వేర్, యంత్రాలు, సుశిక్షుతులైన సైబర్ నిపుణులతో ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతున్నట్టు తెలిపారు. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు తమ సైబర్ యోధులు 24 గంటలూ అప్రమత్తంగా ఉన్నట్టు వారు చెప్పారు.

కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ.. గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్‌ఓఎఫ)ను ప్రారంభించింది. ఇది కోటక్ గోల్డ్, సిల్వర్ ఈటీఎఫకు చెందిన ఓపెన్ ఎండెడ్ ఎఫ్‌ఓఎఫ్. దీర్ఘకాలిక పెట్టుబడి అవకాశాల కోసం ఈ ఫండ్‌ను ప్రత్యేకంగా రూపొందించింది. ఈ ఫండ్ కనీస పెట్టుబడి రూ.100. ముగింపు తేదీ ఈ నెల 20.

# ఓఎన్‌జీసీ లాభాల్లో ఎంతో మిన్న మార్కెట్ క్యాప్‌లో మాత్రం చిన్న

### అగ్రస్థానం నుంచి 25వ స్థానానికి..



**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగంలోని ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) షేర్లపై మదుపరులు అంతగా మక్కువ చూపించటం లేదు. గత మూడేళ్లలో ఈ పీఎసయూ దిగ్గజం రూ.1.16 లక్షల కోట్ల లాభాలు నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరానికి చూసినా ఓఎన్‌జీసీ అనుబంధ కంపెనీలతో కలిసి (కన్సాలిడేటెడ్) రూ.38,329 కోట్లు, ఏకీకృతం (స్టాండ్‌ఎలోన్)గా చూస్తే రూ.35,610 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇదే సమయంలో జొమాటో మాతృసంస్థ ఎటర్నల్ లిమిటెడ్ కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.697 కోట్లు మాత్రమే. అయినా గత వారాంతానికి స్టాక్ మార్కెట్లో జొమాటో మార్కెట్ క్యాప్ రూ.3.37 లక్షల కోట్లుగా ఉంటే ఓఎన్‌జీసీ మార్కెట్ క్యాప్ రూ.3.10 లక్షల కోట్లు మాత్రమే.

### గతమెంతో ఘనం

పదమూడేళ్లు వెనక్కి వెళితే దేశీయ స్టాక్ మార్కెట్లో రూ.2.44 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో ఓఎన్‌జీసీ అగ్రస్థానంలో ఉండేది. టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) వరుసగా ఆ తర్వాతి స్థానాల్లో ఉండేవి. ఇప్పుడు రూ.18.7 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో ఆర్ఐఎల్ అగ్రస్థానంలో, రూ.10.95 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో టీసీఎస్ నాలుగో స్థానంలో ఉన్నాయి. ఓఎన్‌జీసీ మాత్రం రూ.3.10 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో 25వ స్థానానికి పడిపోయింది.

### అండర్ వాల్యుయేషన్

మార్కెట్ వర్గాలు ఓఎన్‌జీసీ షేర్ల ప్రస్తుత విలువ దాని అసలు విలువను ప్రతిబింబించడం లేదంటున్నాయి. ఓఎన్‌జీసీకి ఎంఆర్‌పీఎల్ ఈక్విటీలో 71.63 శాతం, హెచ్‌పీసీఎల్ ఈక్విటీలో 54.9 శాతం, ఐఓసీ ఈక్విటీలో 14.20 శాతం, గెయిల్ ఇండియా ఈక్విటీలో 5 శాతం వాటా ఉంది. ఇవిగాక విదేశాల్లో చమురు, గ్యాస్ అన్వేషణ, ఉత్పత్తిలో ఉన్న ఓఎన్‌జీసీ విదేశ్ పూర్తిగా ఓఎన్‌జీసీ అనుబంధ సంస్థ. ఈ సంస్థల్లో ఉన్న ఓఎన్‌జీసీ వాటాల విలువే ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం రూ.1.07 లక్షల కోట్ల వరకు ఉంటుందని అంచనా. దీన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే ఓఎన్‌జీసీ షేర్ల మార్కెట్ క్యాప్ మరో 33.3 శాతం పెరుగుతుంది. పీఎసయూ కావడంతోనే ఇన్వెస్టర్లు ఓఎన్‌జీసీ షేర్లను సరిగా అంచనా వేయలేక పోతున్నారని చెబుతున్నారు.

# ట్రంప్‌కు చైనా స్ట్రాంగ్ వార్నింగ్

**ట్రంప్‌ది ఏకపక్ష ద్వంద వైఖరి**

**వాణిజ్య చర్చలను దెబ్బతీస్తుంది**

**టారిఫ్లకు భయపడం.. వెనక్కి తగ్గం..పోరాటానికి సిద్ధం**



**బీజింగ్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమపై విధించిన 100 శాతం సుంకాలపై చైనా ఘాటుగా స్పందించింది. సుంకాలతో బెదిరిస్తే వెనక్కి తగ్గబోమని ఆదివారం నాడు చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. బెదిరింపులకు బదులు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని అమెరికాను కోరింది. అమెరికా ద్వంద వైఖరికి ఇది నిదర్శనమని, ఈ విషయంలో చైనా వైఖరి స్థిరంగా ఉందని వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. తాము సుంకాల యుద్ధాన్ని కోరుకోవడం లేదని, అయితే తాము దానికి భయపడమని తెలిపింది.

అరుదైన ఎర్త్ మినరల్స్ ఎగుమతులపైచైనా ఆంక్షలు విధించడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసి, 100 శాతం సుంకాలు విధించారు. ఈ సుంకాలు నవంబర్ 1 నుంచి అమల్లోకి వ స్తాయని ఆయన ప్రకటించారు. దీనిపై చైనా రెండు రోజుల తరువాత స్పందించింది. చైనా అధ్యక్షుడు జిన్పింగ్తో జరిగే సమావేశాన్ని కూడా అవసరమైతే రద్దు చేసుకుంటామని ట్రంప్ ప్రకటించడాన్ని తప్పు పట్టింది. గతంలో రెండు దేశాలు సరస్పరం భారీగా సుంకాలు విధిం చుకున్న తరువాత వాణిజ్య చర్చలు ప్రారంభించాయి. దీంతో చైనాపై విధించిన సుంకాలను 30 శాతానికి ట్రంప్ పరిమితం చేశారు. తాజాగా 100 శాతం పెంచడంతో మొత్తం సుంకాలు 130 శాతానికి చేరుకున్నాయి. ఈ సంవత్సరం ట్రంప్ చైనా, భారత్తో పాటు అనేక దేశాలపై భారీగా సుంకాలు విధించారు. అమెరికాకు చాలా కాలంగా మిత్ర దేశాలుగా ఉన్న వాటిపైనా సుంకాలు విధించారు. ట్రంప్ సుంకాలపై దాదాపు ఏ దేశం వెనక్కి తగ్గలేదు. అదే స్థాయిలో అమెరికా దిగుమతులపైనా సుంకాలు విధించాయి. భారతీ మాత్రం అందుకు సిద్ధ పడలేదు. వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా సుంకాల ప్రభావాన్ని తగ్గించుకోవాలని భారత్ భావించింది. భారత్పై అత్యధికంగా 50 శాతం సుంకాలు విధించారు.

చైనాతో సర్దుకుపోవడానికి తరచుగా అధిక సుంకాల బెదిరింపులు సరైన మార్గం కాదని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఘాటుగా విమర్శించింది. అమెరికా తన పద్ధతిని కొనసాగించాలని నిర్ణయించు కుంటే, చైనా తన చట్టబద్ధమైన హక్కులు, ప్రయోనాలను కాపాడు కునేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. వాణిజ్యంపై కొత్త ఆంక్షలు విధించడం ద్వారా సంధి స్ఫూర్తిని అమెరికా ఉల్లంఘించిందిన చైనా ఆరోపించింది. అరుదైన ఎర్త్ మినరల్స్ విషయంలో చైనా ప్రకటించిన కొత్త నిబంధనల ప్రకారం ఆయా దేశాలు, సంస్థలు ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. తమ దేశం నుంచి దిగుమతి చేసుకునే అరుదైన ఎర్త్ మినరల్స్ను ఎలా ఉపయోగించుకుంటున్నారో ధృవీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. వీటిని ఆయుధాల తయారీలో ముఖ్యంగా మిసైల్స్ తయారీలో ఉపయోగించి ఉపయోగించోకూడదని ఆంక్షలు తయారీలో, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో, ల్యాప్టాప్లు, సెల్ఫోన్ల విధించింది. ఈ అరుదైన ఎర్త్ ఖనిజాలను విద్యుత్ వాహనాల తయారీలో కీలకంగా ఉన్నాయి..

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
13 అక్టోబర్
2025





# దగ్గు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారా..?

## ఇంగ్లిష్ మెడిసిన్ అక్కర్లేదు.. ఈ ఇంటి చిట్కాలు చాలు..!



సీజన్లు మారినప్పుడు సాధారణంగా చాలా మందికి దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. కొందరికి జలుబు ఉండకపోయినా విపరీతంగా దగ్గు వస్తుంది. ఇక జలుబు వచ్చిన వారికి అయితే అది తగ్గే క్రమంలో దగ్గు వస్తుంది. ఎలాగైనా సరే కచ్చితంగా దగ్గుతో ఇబ్బంది పడతారు. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్లను, కాఫ్ సిరప్‌లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగానే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. పలు పదార్థాలతో కొన్ని ఇంటి చిట్కాలను పాటిస్తే దగ్గు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు జలుబు, ముక్కు దిబ్బడ వంటి ఇతర శ్వాసకోశ సమస్యలు కూడా తగ్గుతాయి. ఆయా పదార్థాల్లో యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి కనుక రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఇక దగ్గు తగ్గేందుకు పాటించాల్సిన ఇంటి చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**తేనె, వేడి ద్రవాలు..**


దగ్గు తగ్గేందుకు తేనె అద్భుతంగా పనిచేస్తుంది. ఇతర గొంతు సమస్యలను సైతం ఇది తగ్గిస్తుంది. గొంతులో మంట, గరగర, నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనె కలిపి తాగాలి. ఇలా పూటకు ఒకసారి చొప్పున రోజుకు 3 సార్లు తాగుతుండాలి. దీంతో దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది వయస్సు లోపల ఉన్న చిన్నారులకు మాత్రం తేనె ఇవ్వకూడదు. దగ్గు ఉన్నవారు వేడి ద్రవాలను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దగ్గు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే అల్లం, పెప్పర్‌మింట్, కమోమిల్ వంటి హెర్బల్ టీలను తాగుతున్నా కూడా దగ్గు నుంచి బయట పడవచ్చు.

**అల్లం, పసుపు..**

దగ్గు నుంచి బయట పడేలా చేసేందుకు తేనె, నిమ్మరసం, గోరు వెచ్చని నీటి మిశ్రమం కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనె, అర టీస్పూన్ నిమ్మరసం కలిపి తాగుతుండాలి. రోజుకు 2 సార్లు ఇలా తాగితే దగ్గు తగ్గిపోతుంది. అలాగే అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల పూటకో అల్లం ముక్కను నోట్లో వేసుకుని నమిలి తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. లేదా అల్లంను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సైతం తాగవచ్చు. అవసరం అనుకుంటే ఆ నీటిలో కాస్త తేనె కలిపి తీసుకోవచ్చు. ఇక మనం రోజూ వంటల్లో వాడే పసుపు కూడా దగ్గు నుంచి ఉపశమనం అందేలా చేస్తుంది. పసుపులో ఉండే కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. అందువల్ల దగ్గు తగ్గేలా చేస్తుంది. గోరు వెచ్చని పాలలో పసుపు కలిపి తాగుతుంటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది.

**తీసుకోవాల్సిన ఆహారాలు..**

దగ్గు సమస్య ఉన్నవారు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే త్వరగా ఉపశమనం పొందవచ్చు. అందుకు గాను వేడి సూప్‌లు లేదా ద్రవాలను తాగాల్సి ఉంటుంది. చికెన్ సూప్ లేదా వెజిటెబుల్ సూప్ ఇందుకు చక్కగా పనిచేస్తాయి. అలాగే అల్లం, వెల్లుల్లి వంటి వాటిని తీసుకోవాలి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దగ్గు తగ్గేలా చేస్తాయి. విటమిన్ సి అధికంగా ఉండే నారింజ, నిమ్మ, పైనాపిల్, కివి, బొప్పాయి, దానిమ్మ, స్ట్రాబెర్రీలు వంటి పండ్లను తింటున్నా ఫలితం ఉంటుంది. అరటి పండ్లు కూడా దగ్గు నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ప్రొ బయోటిక్ ఆహారాలు కూడా ఈ సమస్య ఉన్నవారికి మేలు చేస్తాయి. ముఖ్యంగా పెరుగును తింటుంటే ఉపయోగం ఉంటుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకుంటుంటే దగ్గు నుంచి త్వరగా బయట పడవచ్చు. శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.



# సెలబ్రిటీలు తినే సూపర్ ఫుడ్ ఇది..

## దీన్ని తింటే ఎలాంటి అద్భుతమైన లాభాలు కలుగుతాయంటే..?



ప్రస్తుతం చాలా మందికి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది. ఆరోగ్యంగా ఉండడం కోసం అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం చేయడంతోపాటు పౌష్టికాహారాన్ని తీసుకునేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. అయితే మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అనేక రకాల పౌష్టికాహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటిల్లో కొన్ని ఆహారాలు మాత్రం సూపర్ ఫుడ్‌గా పేరుగాంచాయి. సరిగ్గా కినోవా కూడా అదే కోవకు చెందుతుంది. దీన్ని ప్రపంచ వ్యాప్తంగా సూపర్‌ఫుడ్‌గా పిలుస్తున్నారు. సెలబ్రిటీలు చాలా మంది కినోవాను రోజూ తింటుంటారు. దీన్ని తింటే అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వ్యాధులను నయం చేసుకునేందుకు సహాయం చేస్తాయి. కినోవాను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు, పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

**బరువు తగ్గేందుకు..**

కినోవాలో వృక్ష సంబంధ ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. మన శరీరానికి కావల్సిన 9 రకాల అమైనో ఆమ్లాలు కినోవాలో ఉంటాయి. నాన్‌వెజ్ తినని వారికి కినోవా ఉత్తమ ఆహారంగా చెప్పవచ్చు. దీన్ని తింటే ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. కండరాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. నాన్‌వెజ్ అధికంగా తినేవారు కూడా కినోవాకు మారితే ప్రోటీన్లను అధికంగా పొందవచ్చు. పైగా మాంసం అధికంగా తింటే దుష్పరిణామాలు కలుగుతాయి కనుక దానికి బదులుగా కినోవాను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇక దీన్ని తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. కినోవాలో ఉండే ప్రోటీన్లు, ఫైబర్ కారణంగా దీన్ని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**షుగర్ ఉన్నవారికి..**


డయాబెటిస్ ఉన్నవారికి కినోవా ఎంతో మేలు చేస్తుంది. కినోవాలో ఫైబర్ అధికంగా ఉంటుంది. పైగా దీని గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. కనుక కినోవాను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. షుగర్ ఉన్నవారు రోజూ దీన్ని తింటుంటే ఎంతో ఫలితం ఉంటుంది. డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. కినోవాలో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇందులో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది మెటబాలిజంను పెంచుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. కినోవాలో ఉండే మెగ్నిషియం వల్ల కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. నాడీ మండల వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. షుగర్, బీపీ నియంత్రణలో ఉంటాయి. ఇందులో ఉండే ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది. రక్తం తయారయ్యేలా చేస్తుంది.

**ఇలా వండుకోవచ్చు..**

కినోవాలో ఉండే ఫోలేట్ గర్భిణీలకు మేలు చేస్తుంది. కినోవాలో క్వర్సెటిన్, కాంప్‌ఫెరాల్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. గ్లూటెన్ వల్ల కొందరికి అలర్జీ ఉంటుంది. కానీ కినోవాలో గ్లూటెన్ ఉండదు. కనుక గ్లూటెన్ అలర్జీలు ఉన్నవారు కూడా కినోవాను ఎలాంటి భయం లేకుండా తినవచ్చు. ఇక కినోవాను ఎలా వండుకోవాలి.. అని చాలా మందికి సందేహం ఉంటుంది. కినోవాను నేరుగా ఉప్మా మాదిరిగా లేదా అన్నం లాగా వండుకుని తినవచ్చు. కినోవాను ముందుగా నీటిలో 1 లేదా 2 గంటలపాటు నానబెడితే చక్కగా ఉడుకుతుంది. కినోవాను వండే ముందు శుభ్రంగా కడగాలి. ఒక భాగం కినోవాకు గాను రెండు భాగాల నీళ్లను ఉపయోగించాలి. కినోవాను సైడ్ డిష్‌గా లేదా ప్రధాన ఆహారంగా తినవచ్చు. దీన్ని సలాడ్స్‌తోపాటు కలిపి కూడా తినవచ్చు. ఉదయం లేదా మధ్యాహ్నం కినోవాను తినాలి. ఇలా కినోవాను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# నీళ్లను రోజూ అసలు ఎంత మోతాదులో తాగాలి..?

## నీళ్లను సరిగ్గా తాగితే కలిగే లాభాలు ఏమిటి..?



ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు తగిన పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రాత్రి పూట తగినన్ని గంటల పాటు నిద్రించాల్సి కూడా ఉంటుంది. అయితే ఇవన్నీ కాకుండా రోజూ తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాలి. అప్పుడే జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే రోజుకు అసలు ఎన్ని నీళ్లను తాగాలి..? అనే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే ఇందుకు వైద్యులు సరైన సమాధానం చెబుతున్నారు. వారు ఏమంటున్నారంటే.. ఎవరైనా సరే తమ శరీర బరువును బట్టి రోజుకు నిర్దిష్టమైన మోతాదులో నీళ్లను తాగాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.

**బరువును బట్టి ఇలా లెక్కించండి..**

సాధారణంగా ఒక కిలో శరీర బరువుకు సుమారుగా 40 ఎంఎల్ వరకు నీళ్లను తాగాల్సి ఉంటుంది. అంటే ఉదాహరణకు 50 కిలోల బరువు ఉన్నవ్యక్తి 50ెu40=2000 ఎంఎల్ అంటే సుమారుగా 2 లీటర్ల నీళ్లను రోజుకు తాగాల్సి ఉంటుందన్నమాట. ఇలా ఎవరికి వారు తమ శరీర బరువుకు ఎన్ని నీళ్లను తాగాలో లెక్కించి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విధంగా నీళ్లను తాగితే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అయితే వ్యాయామం చేసేవారు లేదా శారీరక శ్రమ చేసేవారు తమ శరీర బరువు ప్రకారం నీళ్లను తాగడంతోపాటు అదనంగా మరో లీటర్ నుంచి 2 లీటర్ల వరకు నీళ్లను తాగాల్సి ఉంటుంది. దీని వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. నీరసం, అలసట రాకుండా అడ్డుకోవచ్చు. ఇక వేడి వాతావరణంలో ఉండే వారు సాధారణం కన్నా కాస్త ఎక్కువగానే నీళ్లను తాగాలి.

**వీరికి ఎక్కువ నీళ్లు అవసరం..**

జ్వరం వచ్చినవారు, వాంతులు, విరేచనాలు అవుతున్నవారు అధిక మొత్తంలో నీళ్లను తాగాల్సి ఉంటుంది. దీని వల్ల శరీరం కోల్పోయిన ద్రవాలను, ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందడంతోపాటు డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అయితే మీ మూత్రం రంగును బట్టి కూడా మీరు నీళ్లను ఎక్కువగా తాగుతున్నారా, తక్కువగా తాగుతున్నారా అన్న విషయాన్ని తెలుసుకోవచ్చు. నీళ్లను సరైన మోతాదులో తాగితే మూత్రం లేత పసుపు రంగులో వస్తుంది. మరీ అతిగా నీళ్లను సేవిస్తే మూత్రం కాస్త తెలుపు రంగులో ఉంటుంది. అదే నీళ్లను సరిగ్గా తాగకపోతే ముదురు పసుపు రంగు లేదా గోధుమ రంగులో మూత్రం వస్తుంది. అలాగే మూత్రం దుర్వాసన కూడా వస్తుంది. దీన్ని బట్టి మీరు నీళ్లను తగినంత మోతాదులో తాగుతున్నారా, లేదా అన్న విషయం ఇట్టే తెలిసిపోతుంది.

**ఎన్నో లాభాలు..**

ఇక నీళ్లను తగినంత మోతాదులో రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీని వల్ల నీరసం, అలసట రాకుండా ఉంటాయి. కీళ్లలో గుజ్జు సరిగ్గా ఉండి కదలికలు మెరుగ్గా ఉంటాయి. దీంతో కీళ్ల నొప్పులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుని శరీర భాగాలకు అందజేస్తుంది. దీని వల్ల పోషకాహార లోపం రాకుండా చూసుకోవచ్చు. కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు పట్టుకుపోకుండా, నొప్పులు రాకుండా చూసుకోవచ్చు. నీళ్లను రోజూ తగిన మోతాదులో తాగుతుంటే శరీర మెటబాలిజం సరిగ్గా ఉంటుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. సాధారణంగా చాలా మంది నీళ్లను సరిగ్గా తాగకపోవడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి తలనొప్పి వస్తుంది. మీకు కూడా తరచూ తలనొప్పి వస్తుంటే మీరు నీళ్లను తగిన మోతాదులో తాగుతున్నారో లేదో గుర్తించండి. దీని వల్ల తలనొప్పికి అసలు కారణం తెలిసిపోతుంది. నీళ్లే కారణం అయితే నీళ్లను తగిన మోతాదులో తాగుతుంటే ఆ తలనొప్పి ఇట్టే తగ్గిపోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

అలాగే నీళ్లను సరైన మోతాదులో తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. పేగుల్లో ఆహారం కదలికలు సరిగ్గా ఉంటాయి. చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. తేమగా మారుతుంది. శరీరంలోని వ్యర్థాలను కిడ్నీలు సులభంగా బయటకు పంపిస్తాయి. దీంతో కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. నీళ్లను తగిన మోతాదులో రోజూ తాగడం వల్ల డీహైడ్రేషన్ రాకుండా అడ్డుకోవడంతోపాటు మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. ఇలా నీళ్లను రోజూ తగిన మోతాదులో తాగుతుంటే అనేక లాభాలను పొందవచ్చు.





# పోరాడుతున్న వెస్టిండీస్

## నిలిచిన క్యాంప్‌బెల్, హోప్
## అయినా ఓటమి అంచునే విండీస్
## కుల్‌దీప్‌నకు ఫైఫర్

ఢిల్లీ : స్వదేశంలో వెస్టిండీస్‌తో ఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో టెస్టునూ మూడు రోజుల్లో ముగిద్దామనుకున్న భారత జట్టుకు ఒకింత నిరాశ. కరీబియన్ జట్టు ఫాలోఆన్ ఆడుతూ పోరాటపటిమను ప్రదర్శించడంతో టీమ్ఇండియా విజయం వాయిదాపడింది. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనప్పటికీ సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆ జట్టు భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి 49 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ (145 బంతుల్లో 87 నాటౌట్, 9 ఫోర్లు, 2 సిక్సులు), షై హోప్ (103 బంతుల్లో 66 నాటౌట్, 8 ఫోర్లు, 2 సిక్సులు) పోరాడుతున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 248 రన్స్‌కే ఆలౌట్ అవడంతో ఫాలోఆన్ ఆడాల్సి వచ్చింది. కుల్‌దీప్ యాదవ్ (5/82) తన కెరీర్‌లో ఐదోసారి ఐదు వికెట్ల ఘనతను సొంతం చేసుకున్నాడు. ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించుకోవాలంటే విండీస్ ఇంకా 97 పరుగులు వెనుకబడే ఉంది. మ్యాచ్‌లో భారత విజయం ఖాయమైనప్పటికీ నాలుగో రోజు ఉదయం సెషన్‌లో భారత బౌలర్లను ఎదుర్కొని వెస్టిండీస్ ఏ మేరకు నిలబడుతుంది? అనేది ఆసక్తికరం.






**కుల్‌దీప్ మాయ**

140/4తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన విండీస్ ఇన్నింగ్స్ లంచ్ తర్వాత కొద్దిసేపటికే ముగిసింది. ఆ జట్టుపై ఘనమైన రికార్డు కల్గిన చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్.. వరుస ఓవర్లలో పర్యాటక జట్టుకు షాకులిచ్చాడు. మూడో రోజు తాను వేసిన నాల్గో ఓవర్‌లోనే హోప్ (36)ను ఔట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలికిన అతడు.. తన మరుసటి ఓవర్లో టెవిన్ (21)నూ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. అదే ఊపులో గ్రీవ్స్ (17)నూ వెనక్కిపంపాడు. వారికన్ (1)ను సిరాజ్ క్లీన్‌బౌల్డ్ చేయగా భోజన విరామం తర్వాత బుమ్రా.. పియారె (23)ను ఔట్ చేశాడు. సీల్స్ (13)ను కుల్‌దీప్ లెగ్‌బిఫోర్‌గా ఔట్ చేయడంతో విండీస్ ఇన్నింగ్స్‌కు తెరపడింది.

**తడబడ్డా.. పోరాడుతూ..**

270 పరుగుల ఇన్నింగ్స్ లోటుతో ఫాలోఆన్‌కు వచ్చిన విండీస్ టీ విరామ సమయానికే 35/2తో నిలువగా మూడో రోజే విండీస్ ఖేల్ ఖతం అనుకున్నారంతా.. చందర్‌పాల్ (10), అథనేజ్ (7) విఫలమైనా క్యాంప్‌బెల్, హోప్ పోరాడారు. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన ఈ ఇద్దరూ మెరుగ్గా ఆడుతూ స్కోరుబోర్డును నడిపించారు. కుల్‌దీప్ బౌలింగ్‌లో బౌండరీతో 69 బంతుల్లో క్యాంప్‌బెల్ అర్ధశతకం పూర్తైంది. ఈ సిరీస్‌లో విండీస్ తరఫున హాఫ్ సెంచరీ చేసిన తొలి బ్యాటర్ అతడే కావడం విశేషం. మరో ఎండ్‌లో హోప్ కూడా నిలకడగా ఆడుతూ వీలుచిక్కినప్పుడల్లా బంతిని బౌండరీ లైన్ దాటించాడు. జడేజా బౌలింగ్‌లో సింగిల్‌తో హోప్ కూడా ఫిఫ్టీ పూర్తిచేశాడు. టెస్టుల్లో 2019 తర్వాత అతడికి ఇదే మొదటి అర్ధశతకం. ఈ ఇద్దరినీ ఔట్ చేసేందుకు గిల్ పదే పదే బౌలర్లను మార్చినా విండీస్ జోడీ పట్టుదలగా ఆడటంతో భారత బౌలర్లకు నిరాశ తప్పలేదు. తొలిఇన్నింగ్స్‌లో ఫైఫర్‌తో రాణించిన కుల్‌దీప్ కూడా ప్రభావం చూపలేకపోయాడు. నాలుగో రోజు బంతి మరింత మెలికలు తిరిగే అవకాశమున్నందున విండీస్ బ్యాటర్లు భారత దాడిని ఏ మేరకు అడ్డుకుంటారో చూడాలి.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్ తొలి ఇన్నింగ్స్: 518/5డి

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: 81.5 ఓవర్లలో 248 ఆలౌట్ (అథనేజ్ 41, హోప్ 36, కుల్‌దీప్ 5/82, జడేజా 3/46)డి

వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: 49 ఓవర్లలో 173/2 (క్యాంప్‌బెల్ 87ని, హోప్ 66ని, సిరాజ్ 1/10, వాషింగ్టన్ 1/44)

# 'వూహాన్' విజేత గాఫ్



బీజింగ్ : అమెరికా యువ సంచలనం కోకో గాఫ్ వూహాన్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆదివారం వూహాన్‌లో జరిగిన ఉమెన్స్ సింగిల్స్ ఫైనల్‌లో మూడో సీడ్ గాఫ్ 6-4, 7-5తో అమెరికాకే చెందిన జెస్సికా పెగులాను ఓడించింది.

ఆమె కెరీర్‌లో ఇది మూడో డబ్ల్యూటీఏ 1000 టైటిల్. ఈ టోర్నీలో ఒక్క సెట్ కూడా చేజార్చుకోకుండా ఫైనల్ చేరిన ఆమె.. తుదిపోరులోనూ ప్రత్యర్థికి ఆ అవకాశమివ్వలేదు.

# భారత్‌కు రెండో విజయం



జొహెర్ (మలేషియా) : ప్రతిష్టాత్మక సుల్తాన్ జొహెర్ కప్‌లో భారత జూనియర్ హాకీ జట్టు వరుసగా రెండో విజయాన్ని నమోదుచేసింది. ఆదివారం భారత్.. 4-2తో న్యూజిలాండ్‌పై గెలిచింది. అర్ష్‌దీప్ సింగ్ (2వ నిమిషంలో), పీబీ సునీల్ (15 ని.), అరైజీత్ సింగ్ (26 ని.), రొమన్ కుమార్ (47 ని.) తలా ఒక గోల్ చేశారు. తొలి మ్యాచ్‌లో భారత్.. 3-2తో బ్రిటన్‌ను ఓడించింది. ఈ టోర్నీలో భారత జట్టు మంగళవారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది.

# స్వర్ణ దీప్తి.. వర్టస్ వరల్డ్ అథ్లెటిక్స్ టోర్నీ

భారత యువ పారా అథ్లెట్ జివాంజీ దీప్తి మరోమారు సత్తాచాటింది. ఇటీవలే పారా అథ్లెటిక్స్ ప్రపంచటోర్నీలో రజతంతో మెరిసిన దీప్తి తాజాగా ఆస్ట్రేలియాలోనూ అదరగొట్టింది. ఆదివారం బ్రిస్బేన్ వేదికగా జరిగిన వర్టస్ వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మహిళల 400మీటర్ల రేసును 55.92సెకన్లలో పూర్తి చేసి స్వర్ణం సొంతం చేసుకుంది. ప్రత్యర్థులకు దీటైన పోటీనిచ్చిన ఈ తెలంగాణ అమ్మాయి.. పోడియంపై మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించింది.



# ఆసీస్ ఘనవిజయం

## కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన ఆసీస్ సారథి
## బౌలర్ల వైఫల్యంతో టీమ్ఇండియాకు రెండో ఓటమి




**విశాఖపట్నం :** మహిళల ప్రపంచకప్‌లో ఆతిథ్య భారత జట్టుకు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా బంతితో విఫలమైనా బ్యాట్‌తో దుమ్మురేపింది. ఇరుజట్ల మధ్య వైజాగ్‌లో భారీ స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో ఆసీస్.. 3 వికెట్ల తేడాతో భారత్‌పై గెలిచింది. ఆ జట్టు సారథి అలిస్సా హీలి (107 బంతుల్లో 142, 21 ఫోర్లు, 3 సిక్సులు) చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో భారత్ నిర్దేశించిన 331 పరుగుల లక్ష్యాన్ని ఆ జట్టు 49 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి ఛేదించింది. హీలి వీరవిహారానికి తోడు ఎల్లీస్ పెర్రీ (52 బంతుల్లో 47 నాటౌట్, 5 ఫోర్లు, 1 సిక్స్), గార్డ్‌నర్ (45), లిచ్‌ఫీల్డ్ (40) ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' హీలి బాదుడుతో భారత బౌలర్లు భారీగా పరుగులిచ్చుకున్నారు.

శ్రీచరణి (3/41) మినహా మిగిలిన బౌలర్లంతా తేలిపోయారు. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. స్మృతి మంధాన (66 బంతుల్లో 80, 9 ఫోర్లు, 3 సిక్సులు), ప్రతీక రావల్ (96 బంతుల్లో 75, 10 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో 48.5 ఓవర్లలో 330 రన్స్‌కు ఆలౌట్ అయింది. హర్లీన్ (38), జెమీమా (33), రిచా (32) ఫర్వాలేదనిపించారు. గత మూడు మ్యాచ్‌లతో పోలిస్తే ఆసీస్‌తో భారత టాపార్డర్ మెరుగ్గా రాణించి భారీ స్కోరు సాధించినా బౌలింగ్ వైఫల్యంతో ఉమెన్ ఇన్ బ్లూకు ఓటమి తప్పలేదు. ఈ టోర్నీలో టీమ్ఇండియాకు ఇది రెండో పరాభవం కాగా మూడు విజయాలతో ఏడు పాయింట్లు సాధించి పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో నిలిచింది. టోర్నీలో భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను వచ్చే ఆదివారం ఇంగ్లండ్‌తో తలపడనుంది.

**హీలి వీరవిహారం**

భారీ ఛేదనను ఆసీస్ దూకుడుగానే ఆరంభించింది. ఓపెనర్లు లిచ్‌ఫీల్డ్, హీలి ఆరంభం నుంచే భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. లిచ్‌ఫీల్డ్ ఓవర్‌కు ఓ ఫోర్‌కు తగ్గకుండా ఆడితే క్రాంతి వేసిన 8వ ఓవర్లో హీలి.. 6,4, 4, 4తో 19 రన్స్ రాబట్టింది. అమన్‌జోత్ పదో ఓవర్లో లిచ్‌ఫీల్డ్ నాలుగు బౌండరీలు బాదింది. ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు 85 పరుగులు జోడించారు. అయితే 12వ ఓవర్లో బంతినందుకున్న చరణి.. లిచ్‌ఫల్డ్‌ను ఔట్ చేసినా ఆసీస్ జోరు తగ్గలేదు. పెర్రీతో కలిసి రెండో వికెట్‌కు హీలి 83 రన్స్ జోడించి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగింది.. 35 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన హీలి.. తర్వాత మరింత దూకుడు పెంచింది. మూనీ (4), అన్నాబెల్ (0) స్వల్ప వ్యవధిలోనే నిష్క్రమించినా గార్డ్‌నర్ రాకతో ఆసీస్ స్కోరువేగం మరింత పెరిగింది. స్నేహ్ రాణా బౌలింగ్‌లో సింగిల్‌తో 84 బంతుల్లోనే హీలి శతకం పూర్తైంది. సెంచరీ తర్వాత తన వీరవిహారాన్ని ఆమె మరో స్థాయికి తీసుకెళ్లింది. నాలుగో వికెట్‌కు గార్డ్‌నర్‌తో కలిసి పది ఓవర్లలోనే 95 రన్స్ జోడించాక ఎట్టకేలకు చరణి బౌలింగ్‌లో రాణా అద్భుత క్యాచ్ అందుకోవడంతో ఆమె ఇన్నింగ్స్ ముగిసింది. ఆ తర్వాత వరుస ఓవర్లలో మెక్‌గ్రాత్ (12), గార్డ్‌నర్, మొలినెక్స్ (18) నిష్క్రమించడంతో భారత్‌కు గెలుపు ఆశలు చిగురించాయి. కానీ మళ్లీ క్రీజులోకొచ్చిన పెర్రీ.. గార్త్ (14ని)తో కలిసి ఆసీస్ గెలుపు లాంఛనాన్ని పూర్తిచేసింది.




**సంక్షిప్త స్కోర్లు**

భారత్: 48.5 ఓవర్లలో 330 ఆలౌట్ (స్మృతి 80, రావల్ 75, అన్నాబెల్ 5/40, మొలినెక్స్ 3/75)డి

ఆస్ట్రేలియా: 49 ఓవర్లలో 331/7 (హీలి 142, పెర్రీ 47ని, చరణి 3/41, దీప్తి 2/52)

CINEMA

సోమవారం
13 అక్టోబర్
2025

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News






## రాశిఖన్నా రియలైజ్ అయ్యిందా..

సిచువేషన్ డిమాండ్ చేస్తే ఎవరైనా ఎలాంటి పాత్రలలోనైనా చేయాల్సి వస్తుంది. కానీ కొంతమంది అలాంటి పాత్రలు చేయము.. ఇలాంటి కథలు మాకు సెట్ కావు అంటూ భీష్మించుకు కూర్చుంటారు. అయితే అలా పట్టుబడితే ఇండస్ట్రీలో అవకాశాలు రావని, పాత్రకు తగ్గట్టుగా మనల్ని మనం మార్చుకోవాలి అని ప్రముఖ యంగ్ బ్యూటీ ,స్టార్ హీరోయిన్ రాశి ఖన్నా స్పష్టం చేసింది. ముఖ్యంగా ఈమె చెబుతున్న మాటలు వింటే మాత్రం నిజంగానే ఈమె రియలైజ్ అయ్యిందా? అందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతోంది? అనే అనుమానాలు కలగకమానదు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.

అసలు విషయంలోకి వెళ్తే.. సిద్దు జొన్నలగడ్డ హీరోగా.. శ్రీనిధి శెట్టి, రాశిఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'తెలుసు కదా'. దీపావళి సందర్భంగా అక్టోబర్ 17వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నీరజా కోన ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. విడుదలకు కేవలం ఐదు రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్ లో వేగంగా పాల్గొంటున్నారు చిత్ర బృందం. అందులో భాగంగానే రాశి ఖన్నా కూడా పలు ఇంటర్వ్యూలకు హాజరవుతూ ఎన్నో విషయాలను పంచుకుంటోంది.

తాజాగా హైదరాబాదులో విలేకరులతో మాట్లాడుతూ.. "ఇప్పటివరకు నేను తెరపై చూడని ఒక కొత్త కథాంశంతో ఈ సినిమాను రూపొందించారు. తెలుసు కదా ముక్కోణపు ప్రేమ కథ. అయినా ఇందులో విభిన్నమైన కథాంశంతో ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తుంది. నీరజ ఈ కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నేను నటిస్తున్న రెండో చిత్రం ఇది. కచ్చితంగా మీకు ఈ సినిమా ఒక మంచి అనుభూతిని ఇస్తుంది" అంటూ తెలిపింది. అలాగే మాట్లాడుతూ.."సాధారణంగా మనం ప్రణాళిక వేసుకున్నంత మాత్రాన అలాగే జరుగుతుంది అనేది ఊహ మాత్రమే. చిత్ర పరిశ్రమలో ఏదైనా సరే దానంతట అదే జరగాల్సిందే. నా దగ్గరకు వచ్చిన కథల్లో ఏది బాగుంది అనిపిస్తే.. దానిని మాత్రమే ఎంపిక చేసుకొని సినిమా పూర్తి చేస్తున్నాను. నాకు పురాణాలు నేపథ్యంలో కథలు, హారర్ నేపథ్యమున్న కథలో నటించడం, చూడడం ఇష్టం. అలాగని అలాంటి కథల్లోనే నేను నటిస్తాను అని కూర్చుంటే కుదరదు కదా. ఎప్పుడు ఏ భాషలో ఎలాంటి కథలో చేస్తాం అన్నది కూడా మన చేతుల్లో ఉండదు " అంటూ రాశి ఖన్నా చెప్పుకొచ్చింది. మొత్తానికైతే పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోతేనే ఇండస్ట్రీలో కొంతకాలం కొనసాగుతాము అంటూ ఇండైరెక్టుగా కామెంట్లు చేసింది రాశి ఖ. ఇక ఈమె కామెంట్లు విన్న నెటిజన్స్ మొత్తానికైతే రాశి ఖన్నా రియలైజ్ అయ్యిందా అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో అవకాశం పై కూడా ఆమె మాట్లాడుతూ.." ఈ సినిమా కోసం దర్శకుడు హరీష్ శంకర్ ఫోన్ చేయగానే ఇంకో ఆలోచన లేకుండా వెంటనే ఓకే చెప్పాను. ఆ తర్వాతే నేను కథ విన్నాను. పవన్ కళ్యాణ్ తో నటించడం అనేది ఒక గొప్ప అనుభవం. ప్రస్తుతం హిందీలో కూడా నాలుగు ప్రాజెక్టులో నటిస్తున్నాను" అంటూ రాశి ఖన్నా తెలిపింది.




## స్టార్ హీరోయిన్‌కి ఇదేం వింత అలవాటు..?

కాంతారా 1 తో మరింత పాపులారిటీ తెచ్చుకుంది కన్నడ భామ రుక్మిణి వసంత్. సినిమాలో కనకావతి గా తన పవర్ చూపించింది. సప్త సాగరాలు దాటి రెండు భాగాలతో సౌత్ ఆడియన్స్ లో పాపులర్ అయిన రుక్మిణి కాంతారా చాప్టర్ 1 తర్వాత మరింత ట్రెండింగ్ లో ఉంది. ప్రస్తుతం నేషనల్ ఆడియన్స్ ముఖ్యంగా సౌత్ ఆడియన్స్ అంతా కూడా ఆమె మాయలో ఉన్నారు. ఐతే తన కెరీర్ ఇంకా తనకున్న కొన్ని హ్యాబిట్స్ గురించి రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పి షాక్ ఇచ్చింది రుక్మిణి. నటిగా మారడానికి ముందు మోడలింగ్ చేశా అది చూసే మొదటి ఆఫర్ వచ్చిందని చెప్పింది రుక్మిణి. సప్త సాగరాలు దాటి సినిమాకు ఆడిషన్ కోసం డైరెక్టర్ కి మెసేజ్ చేశా.. ఐతే దాన్ని చూస్తారని నేను అనుకోలేదు. అది చూసి ఆడిషన్ కి పిలిచి ఛాన్స్ ఇచ్చారు. ఆ మెసేజ్ చూడకపోయి ఉంటే ఆ అవకాశం వచ్చేది కాదు. ఆ సినిమా తర్వాత చాలా ఆఫర్లు వచ్చాయని చెప్పుకొచ్చింది రుక్మిణి. ఇక సినిమాల్లోకి వెళ్లాలనే ఆలోచనతోనే లండన్ లో థియేటర్ ఆర్ట్స్ పూర్తి చేశానని చెప్పింది. తండ్రి ఆర్మీలో ప్రాణాలు విడిచే సరికి చెల్లిని తనని అమ్మే అన్నీ దగ్గర ఉండి చూసుకుందని చెప్పుకొచ్చింది రుక్మిణి. ఇక తనకు బుక్స్ చదవడం అంటే చాలా ఇష్టమని.. ఎక్కడ షూటింగ్ జరుగుతున్నా దగ్గర్లో ఏదైనా లైబ్రరీ ఉందా అని వెతుకుతా.. అక్కడకు వెళ్లి బుక్స్ చదువుతా అంటుంది అమ్మడు. బుక్స్ చదవడం వల్ల క్యారెక్టర్స్ లో ఎలా నటించాలి అన్నది ఇంకా అర్ధమవుతుందని అంటుంది అమ్మడు. సప్త సాగరాలు దాటి వల్లే కాంతారా 1 ఛాన్స్ వచ్చింది. ఈ సినిమా తర్వాత పాన్ ఇండియా ఆఫర్లు వచ్చాయి చేస్తున్నా అంటుంది అమ్మడు. రుక్మిణి వసంత్ ప్రస్తుతం సోషల్ మీడియాని షేక్ చేస్తున్న హీరోయిన్ ఈమె. తను కూడా ఊహించని విధంగా ఫాలోయింగ్ పెంచుకున్న ఈ అమ్మడు చూస్తుంటే పాన్ ఇండియా లెవెల్ లో టాప్ రేంజ్ కి వెళ్లే అవకాశం కూడా ఉందనిపిస్తుంది. రుక్మిణి వసంత్ నెక్స్ట్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుంది. కచ్చితంగా తెలుగులో ఆ సినిమా తర్వాత రుక్మిణి టాప్ రేంజ్ కి వెళ్తుందని చెప్పొచ్చు. తెలుగులో స్ట్రైట్ సినిమా నిఖిల్ తో ఒకటి చేసినా కూడా ఎన్టీఆర్ సినిమానే ఆమె ఎంట్రీ మూవీ అని ఫిక్స్ అవుతున్నారు.

## టెన్షన్ లో రకుల్ కెరియర్.. బయటపడుతుందా?

నటి రకుల్ ప్రీత్ సింగ్ ప్రస్తుతం అజయ్ దేవగన్ తో నటించిన దే దే ప్యార్ దే -2 మూవీ విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ మూవీ దే దే ప్యార్ దే సినిమాకి సీక్వెల్ గా తెరకెక్కుతోంది. అయితే 2019లో విడుదలైన ఈ సినిమా రొమాంటిక్, కామెడీ నేపథ్యంలో తెరకెక్కినప్పటికీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించిన సక్సెస్ అందుకోలేకపోయింది. ఈ సినిమాలోని హాస్యానికి, నటనకి ప్రశంసలు దక్కినప్పటికీ సినిమా ఎందుకో ప్రేక్షకులను అలరించలేకపోయింది. దాంతో ఈ సినిమాకి బాక్సాఫీస్ వద్ద యావరేజ్ టాక్ వచ్చింది. అయితే అలాంటి ఈ సినిమాకి సీక్వెల్ రాబోతోంది. మరి సినిమా కథాంశం ఏంటి.. ఈ సినిమా రకుల్ కెరీర్ ని డిసైడ్ చేస్తుందా అనేది ఇప్పుడు చూద్దాం.. అన్షుల్ శర్మ డైరెక్షన్ చేసిన దే దే ప్యార్ దే -2 మూవీ నవంబర్ 14న విడుదల కాబోతోంది.ప్యార్ వర్సెస్ పరివార్ అనే ట్యాగ్ లైన్ తో వస్తున్న ఈ మూవీ ప్రేమ, కుటుంబ సంఘర్షణల కథాంశంతో తెరకెక్కింది. ఆశిష్ మెహ్రా పాత్రలో నటించిన అజయ్ దేవగణ్ తన చిన్ననాటి స్నేహితురాలు అయినటువంటి అయేషా పాత్రలో నటించే రకుల్ ప్రీత్ సింగ్ కుటుంబాన్ని కలిసిన సమయంలో ఏం జరుగుతుంది అనే విషయాన్ని ఇందులో మెయిన్ గా చూపించబోతున్నారు. ఈ సినిమాలో కూడా మొదటి సినిమాలో లాగా కామెడీని ప్రధానంగా తీసుకోబోతున్నారు. అయితే ఈ కామెడీ రిఫ్రెష్ గా ఉంటే ఏం కాదు.కానీ పాత చింతకాయ పచ్చడి లాగా ఉంటే కచ్చితంగా మునపటి రిజల్టే పునరావృతం అవుతుంది అని సినీ విశ్లేషకులు అంటున్నారు. దే దే ప్యార్ దే 2 సినిమా లో అజయ్ దేవగన్,రకుల్ ప్రీత్ సింగ్,ఆర్.మాధవన్ లు ప్రధాన పాత్రల్లో నటించారు. అయితే ఈ సినిమా రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ ని డిసైడ్ చేసుకునే చివరి ఛాన్స్ అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే గత 6 సంవత్సరాల నుండి రకుల్ ప్రీత్ సింగ్ నటించిన ఏ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద హిట్ కావడం లేదు. ఈమె చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అవుతున్నాయి. అటు టాలీవుడ్ ఇటు బాలీవుడ్ లో వరుస సినిమాలు డిజాస్టర్ గా నిలుస్తున్నాయి. దాంతో రకుల్ ప్రీత్ సింగ్ కి అవకాశాలు కూడా రావడం లేదు. అందుకే రకుల్ కెరియర్ ని డిసైడ్ చేసే సినిమాగా దే దే ప్యార్ దే-2 సినిమాని చెప్పుకోవచ్చు. ఈ సినిమా హిట్ అయితే ఆమెకు ఇండస్ట్రీలో అవకాశాలు వస్తాయి. ఒకవేళ ఫ్లాప్ అయితే మాత్రం ఇక రకుల్ ప్రీత్ సింగ్ కెరియర్ ఇండస్ట్రీలో క్లోజ్ అయినట్టే అర్థం చేసుకోవచ్చు. మరి చూడాలి ఈ సినిమా రకుల్ ప్రీత్ సింగ్ కెరియర్ ని నిలబెడుతుందా లేదా అనేది ముందు ముందు తెలుస్తుంది. మరి ఈ ఉత్కంఠ నుంచి సినిమా సక్సెస్ సాధించి, రకుల్ బయట పడాలని, వరుస అవకాశాలు అందుకోవాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## ఫ్రైడే ఫైట్.. ముగ్గురు మూడు డిఫరెంట్ కథలతో..!

స్టార్ సినిమాలే కాదు యువ హీరోల సినిమాల ఫైట్ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి. కొత్త కథలతో చేసే ప్రయత్నాలు కొన్నైతే యూత్ ఫుల్ కంటెంట్ తో వచ్చి మెప్పించేవి మరికొన్ని ఉన్నాయి. ఐతే ఈ వీకెండ్ కి మూడు సినిమాలు ముగ్గురు హీరోలు తమ లక్ టెస్ట్ చేసుకోబోతున్నారు. అందులో ఒక తమిళ యువ హీరో కూడా ఉండటం విశేషం. ఐతే ఆ సినిమా నిర్మించింది మాత్రం తెలుగు బడా ప్రొడక్షన్ హౌస్ అవ్వడంతో ఆ సినిమాకు కూడా తెలుగులో మంచి రిలీజ్ లు పడుతున్నాయి. అక్టోబర్ 17న మూడు సినిమాల మధ్య ఆసక్తికరమైన ఫైట్ జరుగుతుంది. అందులో మొదటి సినిమా సిద్ధు జొన్నలగడ్డ తెలుసు కదా వస్తుంది. సిద్ధు, శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా లీడ్ రోల్ లో వస్తున్న సినిమా ఇది. ఈ సినిమాను నీరజ కోన డైరెక్ట్ చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమా లవ్ స్టోరీనే కానీ డిఫరెంట్ అటెంప్ట్ అని అంటున్నారు. థమన్ మ్యూజిక్ సినిమాను ఆడియన్స్ లోకి తీసుకెళ్లింది. జాక్ తో షాక్ తగిలిన సిద్ధుకి తెలుసు కదాతో ఎలాగైనా హిట్ కొట్టాల్సిన పరిస్థితి వచ్చింది. పోటీ ఉన్నా కూడా తెలుసు కదా టీం చాలా కాన్ ఫిడెంట్ గా ఉన్నారు. ఇక నెక్స్ట్ కిరణ్ అబ్బవరం కె ర్యాంప్ కూడా రేసులో ఉంది. జైన్స్ నాని డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో యుక్తి తరేజా హీరోయిన్ గా నటించింది. యూత్ ఫుల్ కంటెంట్ ప్లస్ కిరణ్ అబ్బవరం ఎనర్జిటిక్ పర్ఫార్మెన్స్ తో ఈ సినిమా వస్తుంది. కె ర్యాంప్ ట్రైలర్ ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేసింది. కిరణ్ అబ్బవరం సినిమా పై కూడా సూపర్ కాన్ ఫిడెంట్ గా ఉన్నాడు. ఇక అక్టోబర్ 17న రిలీజయ్యే సినిమాల్లో తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ వస్తుంది. కీర్తీశ్వరన్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా కూడా యూత్ ఫుల్ స్టోరీగా వస్తుంది. సినిమాలో ప్రదీప్ కి జతగా ప్రేమలు హీరోయిన్ మమితా బైజు వస్తుంది. డ్యూడ్ ప్రమోషనల్ కంటెంట్ కూడా ఇంప్రెస్ చేస్తుంది. ఐతే ఈ 3 సినిమాల్లో ఆడియన్స్ ఫేవరెట్ ఏంటన్నది రిలీజ్ రోజు తెలుస్తుంది. ఈ సినిమాల్లో ప్రదీప్ ఆల్రెడీ లవ్ టుడే, డ్రాగన్ సినిమాల సక్సెస్ ల తర్వాత డ్యూడ్ తో హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నాడు. కిరణ్ అబ్బవరం క తో సూపర్ కంబ్యాక్ ఇచ్చినా మళ్లీ దిల్ రూబా తో మరో షాక్ తిన్నాడు. కె ర్యాంప్ తో అలరించేలా ఉన్నాడు. సిద్ధు తెలుసు కదా కూడా ప్రమోషన్స్ అయితే బాగున్నాయి. సినిమా ఏం చేస్తుందో చూడాలి.





Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986